


16వ పేజీలో..

## ధరణి వల్ల కాని భూ సమస్యలు భూభారతి (కొత్త ఆర్ఓఆర్ ) చట్టం ద్వారానే పరిష్కారం

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

గుండాల ,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: భూ సమస్యలు ఇకపై గ్రామాలల్లోనే పరిష్కారం అవుతున్నాయని,ఇకపై భూమి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 27, ఏప్రిల్ 2025 16 పేజీలు




# అర్హులేనా..? కాదా?

**కమిటీలు ఇచ్చిన జాబితాలపై కొనసాగుతున్న తుది విరాచణ**

**అధికారులు చేసిన తప్పిదాలకు అర్హుల ధరికి చేరని ఇందిరమ్మ ఇండ్లు**

2 లో..

భువనగిరి - ప్రభాతవార్త : ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కోసం చివరగా మరోసారి క్షేత్ర స్థాయిలో విచారణ కొనసాగుతుంది. గతంలో నాలుగు పథకాల అమలులో భాగంగా గ్రామ సభల్లో ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. లబ్దిదారులను క్షేత్ర స్థాయిలో గుర్తించే అధికారులు చేసిన తప్పిదాల మూలంగా నిలువ నీడ లేని నిరుపేద లబ్దిదారుల వివరాలు ఎల్-I స్థాయిలో గల్లంతై ఎల్-3 జాబితాలో నమోదు అయ్యాయి. ప్రభుత్వం ఒకవైపు పార్టీల తారతమ్యం లేకుండా నిరుపేదలందరికీ ఇందిరమ్మ పథకంలో ఇండ్ల మంజూరీలో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా, క్షేత్ర స్థాయిలో మాత్రం ఇందిరమ్మ దరఖాస్తులపై విచారణ జరిపే అధికారుల బృందాలు చేసిన తప్పిదాల ఫలితమే అర్హులై ఉండి ఇండ్ల మంజూరి జాబితాలో పేర్లు లేకుండా పోవడంతో ఇండ్ల మంజూరీ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు.

ఈ పరిస్థితి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అనేక గ్రామాల్లో నెలకొంది. ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన జాబితాలపై తుది విచారణ చేపట్టేందుకు జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయి పరిశీలన కొనసాగుతుంది. జాబితాలో పేరున్న ప్రతి ఇంటి తలుపులు తట్టుతూ పూర్తి వివరాలపై ఆరా తీస్తున్నారు. ఇండ్ల మంజూరీ కోసం





## ముష్కర మూక దాడిపై.. వెల్లువెత్తుతున్న.. నిరసనలు

**అంతట ఐక్యమైన రాజకీయ పక్షాలు**

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : జమ్మూ కాశ్మీర్ రాష్టంలో పర్యాటకులపై ఉగ్ర వాదులు జరిపిన దాడి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఇదే చర్చ కొనసాగుతుండగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుండి ప్రతి ఒక్కరు జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పాలని అంటున్నారు. ఉగ్రవాదంతో సాధించేది ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధిని కాంక్షించకుండా నిరోధించే చర్యలకు పాల్పడుతున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని ప్రపంచవ్యాప్తంగా స్వరాలు వినిపిస్తున్నాయి.జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు జరిపిన దాడి పట్ల భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను పరిశీలిస్తే పాకిస్తాన్ పని పట్టేందుకు సిద్ధమైనట్లు అర్థమవుతుంది.

ఈ నెల 22న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని మినీ స్విట్జర్ ల్యాండ్ గా పేరొందిన అనంతనాగ్ జిల్లా పహల్గాం సమీపంలో ఉగ్రవాదులు దాడులు జరిపి 26 మంది భారతీయులను మరో ఇద్దరు విదేశీయులను పొట్టన పెట్టుకున్నారు. జరిగిన సంఘటన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా దావనంలా



**14 రకాల వీసాలను రద్దు చేస్తూ నిర్ణయం**

**పాకిస్తాన్ జాతీయులను గుర్తించి పంపేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు**

**ఉగ్ర దాడిపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిన్నంటుతున్న నిరసనలు**

2 లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం

**రికార్డులు సక్రమంగా నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**



2వ పేజీలో..

నేరేడుచర్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త నేరేడుచర్ల లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణపైసూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆయన శనివారం

## భూ భారతితో సమస్యలు సత్వర పరిష్కారం

**భూభారతితో రైతుల భూములు భద్రం**

**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

పెద్ద అడిశర్లపల్లి, 26 ఏప్రిల్, ప్రభాతవార్త భూ సమస్యలకు సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టం2025ను తీసుకొచ్చిందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శనివారం నల్గొండ జిల్లా, పెద్ద అడిశర్లపల్లి, గుడిపల్లి మండల కేంద్రంలో భూ భారతి (భూమి హక్కుల చట్టం 2025) పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా



2వ పేజీలో..

# ముష్కర మూక దాడిపై.. వెల్లువెత్తుతున్న నిరసనలు

**(మొదటి పేజీ తరువాయి..)**

వ్యాపించింది. ఉగ్ర చర్యను పిరికిపందచర్యగా పేర్కొన్నారు. పహల్గాంలో అహల్లాదకరమైన వాతావరణంలో రమనీయ ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులు ఆదమరిచి ఉన్న వేళ ఉగ్రవాదులు తుపాకులతో విరుచుకుపడ్డారు. సందడిగా ఉన్న ప్రాంతమంతా ఒక్కసారిగా ఆర్తనాదాలతో దద్దరిల్లింది. ఒక్కరొక్కరుగా నేల కొరిగారు. పచ్చిక బైళ్ళు అన్ని రక్తంతో నిండిపోయాయి. జమ్మూ కాశ్మీర్లో ముష్కరుల అమానవీయ చర్యకు నాగరిక ప్రపంచం నివ్వెర పోయింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద దాడిగా పేర్కొంటున్నారు. ఈ దాడిలో హైదరాబాద్, కర్ణాటక కు చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ కాల్పుల్లో భర్తను కోల్పోయిన నవవధువు దిక్కులు పిక్కటిల్లేలా ఏడ్చింది. వివాహం జరిగి ఆరు రోజులైంది. కాళ్ళ పారాణి ఆరకముందే నవ వధువు జీవితం తలకిందులైంది. నవ జంట పానీ పూరి తింటున్న సమయంలో ఒక ఉగ్రవాది దగ్గరకు వచ్చి తుపాకి గురిపెట్టి కాల్చి చంపటాన్ని చూస్తూ నవవధువు కన్నీరు మున్నీరుగా విలపించడం చూసే వారిని కంటతడి పెట్టించింది. జరిగిన సంఘటన దృశ్యాలు దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేసింది. అందరిని శోకసంద్రంలో పడవేసింది. పురుషులే లక్ష్యంగా ఉగ్రముకులు దాడికి పాల్పడ్డారు. భార్య పిల్లల ముందే వారిని కర్కశంగా కాల్చి చంపి విక్కతానందం పొందారు. చనిపోయిన ఇద్దరు విదేశీల్లో ఒకరు నేపాల్ దేశం కాదా మరొకరు యూఏఈ. మిగిలినవారు భారతదేశంలోని కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన వారు మృతి చెందినట్లుగుర్తించారు. 2019లో పుల్వామాలో సిఆర్పిఎఫ్ కాన్వాయ్ పై టెర్రరిస్టులు కాల్పులకు దిగి 47 మందిని పొట్టను పెట్టుకున్న అనంతరం జమ్మూ కాశ్మీర్ లో జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి ఇదే అని చెప్తున్నారు. ఈ నేపథ్యంలో భారత దేశంలో ఉంటున్నపాకిస్తాన్ పౌరులకు 14 కేటగిరీల వీసాలను రద్దు చేస్తూ కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం ఇచ్చింది. పాకిస్తాన్ జాతీయులకు జారీచేసిన లాంగ్ టర్మ్ దౌత్య అధికారిక విశాలకు మాత్రం మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. సార్క్ వీసాలు కలిగిన వారంతా ఈనెల 26వ తేదీలోపు భారతదేశాన్ని విడిచి వెళ్లాలని ఆదేశించింది. బిజినెస్ ఫిలిం జర్నలిస్టు ట్రాన్సిట్ స్టూడెంట్ గ్రూప్ టూరిస్ట్ తదితర వీసాలు పొందినవారు ఈ నెల 27 తేదీలోపు దేశాన్ని వీడి వెళ్లాలని పేర్కొంది. పాకిస్థాన్లోని మైనార్టీలకు ఇచ్చిన బృందయాత్రికుల వీసాలను సైతం రద్దు చేస్తున్నట్టు వెల్లడించారు. ఇక మెడికల్ వీసాలపై ఇండియాకు వచ్చినవారు ఈ నెల 29వ తేదీలోగా స్వదేశానికి వెళ్ళిపోవాలని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్వయంగా దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా సింధు నది నుంచి చుక్కనీరు కూడా పాకిస్తాన్కు వదిలేది లేదని భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. 1960లో సింధు జలాల ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం సింధూ జిల్లాల్లో 20!! నీరు భారత్కు 80 శాతం నీరు పాకిస్తాన్ కు చెందేలా అంగీకారం కుదుర్చుకున్నారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇక పాకిస్తాన్ కి ఏ రకమైన సహకారం ఇవ్వవద్దని భారత ప్రభుత్వంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఏకతాటిపై ఉన్నాయి. ఇది ఇలా ఉండగా ఉగ్రవాదాన్ని పోషిస్తున్నామని పాకిస్తాన్ రక్షణ మంత్రి కవాజా అసిఫ్ అంతర్జాతీయ మీడియాతో చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఉగ్రవాదమే తమ అసలు ముఖమని పాకిస్తాన్ అంగీకరించినట్లు అయింది. మూడు దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషిస్తూ వస్తుందని అంతర్జాతీయ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ రక్షణ మంత్రి పేర్కొనడం ఎంతోకాలంగా భారత్ ప్రభుత్వము చెబుతూ వస్తున్న విషయాలు నిజమని తేలాయి. పహల్గాములో ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో రాజకీయ పక్షాలన్నీ ఏకమయ్యాయి. కుల, మత, ప్రాంత, భాషలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో జరిగిన సంఘటనను ఖండిస్తున్నారు. నిరసనలు తెలుపుతున్నారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించాలని నినాదాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజులుగా నిరసనలు మిన్నంటుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఉగ్రవాదాన్ని ఐక్యంగా ఎదుర్కోవాలంటున్నారు. దేశానికే కాదు ప్రపంచ అభివృద్ధికి ఉగ్రవాదము అడ్డుగోడ అంటున్నారు. అంతా ఐక్యంగా ఉన్నప్పుడు ఉగ్రవాదాన్ని అంతం చేయవచ్చని ఇందుకు ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. కేంద్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలు నిర్ణయాలకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాయి. ప్రపంచ దేశాలు సైతం మద్దతు ప్రకటిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వము పాకిస్తాన్ చర్యలను తిప్పి కొట్టేందుకు సన్నద్ధమవుతుంది. జమ్మూ కాశ్మీర్లో ఇండియన్ ఆర్మీ జల్లెడ పడుతుంది. ఉగ్రవాద స్థావరాలను పెకలించే పనిలో ఇండియన్ ఆర్మీ ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడ చూసినా పహల్గాం సంఘటన చర్చించుకోవటం కనిపిస్తుంది.

ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ ఆగ్రహ వేశాలతో ఊగిపోతూ ప్రతిచోట ఉగ్ర దాడిని ఖండిస్తూ నిరసనలు చేస్తున్నారు. కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, నకిరేకల్, నల్గొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, భువనగిరి తదితర ప్రాంతాలలో ఇప్పటికే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పక్షాల నాయకులు పాల్గొంటున్నారు. కొవ్వొత్తుల ర్యాలీలు తీస్తున్నారు. ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ నిరసనలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అర్హులేనా..? కాదా..?

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వం జారీ చేసిన ప్రత్యేక ప్రొఫార్మా ఇవ్వడంతో, అందులో నమోదు చేసిన పూర్తి వివరాలను వెల్లడిస్తే ఇందిరమ్మ పథకంలో అనేక మంది లబ్దిదారులు దూరమయ్యే వాతావరణం కన్పిస్తుంది. ఇదిలా ఉండగా జనవరి 21 నుంచి 24 వరకు నిర్వహించిన గ్రామ సభల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 1,08,012 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అందులో యాదాద్రి జిల్లాలో 32,316, నల్లగొండ జిల్లాలో 47471, సూర్యాపేట జిల్లాలో 28225 మంది లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వాస్తవంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1745 గ్రామ పంచాయతీలు, 19 మున్సిపాలిటీలు, 427 వార్డుల్లో నాలుగు రోజుల పాటు 4 పథకాల అమల్లో భాగంగా దరఖాస్తులు స్వీకరించారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మండలానికి ఒక గ్రామం చొప్పున 17 మండలాల్లో 17 గ్రామాలను పైలెట్ గ్రామాలుగా గుర్తించారు. ఈ పైలెట్ గ్రామాల్లో 724 మంది లబ్దిదారులకు ఇండ్ల మంజూరు ప్రొసిడింగ్స్ ను జారీ చేశారు. ఇందులో ఇప్పటికే పైలెట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలను లబ్దిదారులు ప్రారంభించుకున్నారు. ప్రభుత్వం ఒక్కో గ్రామానికి ఐదుగురు అధికారులను నియమించి ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితల ఆధారంగా విచారణ కొనసాగుతుంది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అధికారుల నిర్లక్ష్య ధోరణితో భూమిలేని నిరుపేద లబ్దిదారులకు ఇండ్ల మంజూరులో చోటు దక్కలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏప్రిల్-30 నాటికి విచారణ పూర్తి చేసే మే మాసం మొదటి వారంలో లబ్దిదారులకు పట్టాల పంపిణీ చేపట్టేందుకు కసరత్తు పూర్తి చేస్తున్నారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంకు 3500 ఇండ్లను కేటాయించగా, ఇందులో పైలెట్ గ్రామాలుగా ఎంపికైన లబ్దిదారులకు ఇండ్లు మంజూరు చేశారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 8 వేల పైచిలుకు ఇండ్ల మంజూరికి ఎమ్మెల్యేలు సంబంధిత జాబితాలకు ఆమోదం తెలిపారు.

**ఇవి ఉంటే అనర్హులే**

ప్రస్తుతం ఉన్న ఇంటికి అనుబంధంగా మరో నిర్మాణం, లేదా ఉన్న ఉమ్మడిగా ఇంటి నిర్మాణం చేపట్టే వారికి ఈ పథకం వర్తించదు. ఇప్పటికే ఇండ్ల నిర్మాణం ప్రారంభించి ఉండకూడదు. దళితబంధులు, జీవిత భాగస్వామిలో ఎవ్వరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు.ఇన్‌కం ట్యాక్స్ చెల్లించే వారు అనర్హులు.రెండున్నర ఎకరాల కంటే ఎక్కువగా సాగుభూమి, 5 ఎకరాల మెట్ట భూమి ఉండకూడదు. నాలుగు చక్రాల వాహనం, వ్యవసాయ అనుబంధ 3/4 వాహనాలు ఉండొద్దు. 400 గజాల లోపు, 600 చదరపు అడుగులు దాటి నిర్మాణం చేపట్టవద్దు.

# భూభారతితో సమస్యలు సత్వర పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆమె మాట్లాడుతూభూమి ఉన్న రైతులు, లేని రైతులు సైతం భూ భారతి చట్టం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చట్టం ఇదివరకే అమల్లోకి వచ్చిందని, అయితే భూ భారతి పోర్టల్ మాత్రం జూన్ 2 నుంచి అమలులో కి రానుందని తెలిపారు. ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతిలో ఉన్నాయని, ధరణి పోర్టల్ లో రికార్డులను సవరించే అవకాశం లేదని, భూ భారతి లో రికార్డులను సవరణ చేసుకోవచ్చని తెలిపారు. భూములపై జరిగిన లావాదేవీలన్నింటిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న సంబంధిత గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో అందరికీ తెలిసేలా ప్రచురించడం జరుగుతుందని చెప్పారు. ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. మోఖా మీద ఉన్న ప్రతి రైతుకు భూమీ పై హక్కు కల్పించే బాధ్యత రెవెన్యూ శాఖదని ఆమె స్పష్టం చేశారు.భూ భారతిలో తప్పు చేసే ఉద్యోగులను ప్రభుత్వ సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగించే అధికారం చట్టంలో ఉందని వెల్లడించారు. అందువల్ల రైతులు భూ భారతి చట్టంపై ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని అన్నారు. గతంలో సమస్య పరిష్కారం కాక పోయిన అన్యాయాలు జరిగినా భూ భారతిలో సవరించడం జరుగుతుందని తెలిపారు. .రెవెన్యూ అదనపు ఇంచార్జ్ కలెక్టర్ మరియు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ సమయంలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, తహసీల్దార్ ,ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలు చుట్టూ తిరిగినప్పటికీ పనులు కాలేదని, భూ భారతిలో అలాంటి బాధ లేదని తెలిపారు. ధరణిలో రికార్డులు లేకుంటే సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి వచ్చేదని, ఇప్పుడు తహసీల్దార్ వద్దనే రికార్డులు ఉంటాయని తెలిపారు. భూ భారతిలో 80 శాతం సమస్యలను తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం అవుతాయని, 10 శాతం ఆర్ డి ఓ ,10 శాతం జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరిం చబడతాయని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగా భూదార్ కార్డును ఇవ్వడం జరుగుతుందని, రైతులు అందరూ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేవరకొండ ఆర్డిఓ రమణ రెడ్డి మాట్లాడుతూ గతంలో సాధాబైనామా,పౌతి,మ్యుటేషన్ తదితర అన్నింటికీ రైతులు సమస్యలు ఎదుర్కొన్నారని, భూ భారతిలో అలాంటి ఇబ్బంది లేదని, కింది స్థాయిలో అన్యాయం జరిగితే పై స్థాయికి అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. అడిషనల్ ఎస్పీ మౌనిక మాట్లాడుతూ రైతుల భూములకు పోలీస్ తరపున రక్షణ కల్పిస్తామన్నారు. ప్రతి గ్రామంలో పోలీసు అధికారిని నియమించడం జరిగిందని ,ఎవరైనా భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అందువలన రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అందుబాటులోకి రానుందని, అందువల్ల రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వర రావు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానిక మార్కెట్ యార్డులో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు, ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించగా కొనుగోలు కేంద్రం నుండి కేటాయించిన మిల్లులకు తరలిస్తున్న ధాన్యం వే బిల్లులలో ధాన్యం తూకం నమోదు చేయకపోవడం పట్ల సీఈవో శ్రీనివాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు, కేంద్రంలో వేయింగ్ మిషన్ సరిపోవడం లేదని మిల్లుల వద్ద వేబ్రిడ్జిలో వేసిన తూకాన్ని నమోదు చేస్తున్నట్లు సీఈవో తెలుపగా వేయింగ్ మిషన్ సక్రమంగా లేనప్పుడు కొనుగోలు కేంద్రాన్ని ఎందుకు నిర్వహిస్తున్నావని ప్రశ్నించారు, కొనుగోలు కేంద్రం నుండే సరైన తూకం వేసి సాంధ్రత పర్యవేక్షించి మిల్లులకు పంపించాలన్నారు, రైతులు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం రాశుల వివరాలు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించగా సిబ్బంది సరైన సమాధానం ఇవ్వలేదు, రైతుల ధాన్యం రాశులు ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు, ధాన్యం తెచ్చిన రైతుల పేర్లు, వే బిల్లులలో వేరువేరుగా నమోదు చేయడం పట్ల కలెక్టర్ అడగగా కొలు రైతులు, రైతుల పేర్లు నమోదు చేసినట్లు సీఈఓ శ్రీనివాస్ తెలిపారు.

వే బిల్లులో ఉన్న రైతుల వివరాలపై హుజూర్నగర్ లో కేటాయించిన శ్రీదేవి మిల్లులో పరిశీలించాలని ఆర్ డి ఓ శ్రీనివాసులు ను ఆదేశించారు, అనంతరం స్థానిక హుజూర్నగర్ రోడ్డులో ఉన్న వేర్ హౌస్ గోదామును పరిశీలించి లోడింగ్ అన్ లోడింగ్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, ఆయన వెంట హుజూర్నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సురగి సైదులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, ఎంపీ ఓ హరి సింగ్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి రావాలి


**చౌటుప్పల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

వరంగల్లో ఈ నెల 27న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభ విజయవంతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై పార్టీ శ్రేణులకు వివరించారు. కేసిఆర్ నాయకత్వంలో 2001 ఏప్రిల్ 27న ఆవిర్భవించిన ఉద్యమ పార్టీ కేంద్ర ప్రభుత్వం మెడలువంచి 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని



సాధించుకున్నామన్నారు. గత ఎన్నికల్లో అమలుకు నోచుకోని హామీలను గుర్తించి నేడు ప్రజలను మోసగించేలా కాంగ్రెస్ సర్కార్ కుట్ర పన్నుతుందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. వరంగల్ బహిరంగ సభకు తరలి వెళ్లే వాహనాలను ఆదివారం ఉదయం 9 గంటలకు జెండాలను ఆవిష్కరించి రజితోత్సవ సభకు తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, యాట యోగానందం, తాడూరి పరమేష్, ఊడుగు మల్లేశం, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, దయాకరాచారి, తోర్పునూరి మల్లేశం, మునుకుంట్ల నర్సింహా, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిటి చంద్రారెడ్డి, కొండ యాదగిరి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, పబ్బతి ఆంజనేయులు, బీమకండ్ల కిష్టయ్య, సమిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, సుర్వి విజయ్, మాకచర్ల కృష్ణ, కడగంచి చలమందరరాజు, అనిల్, బత్తుల సింహాచలం, కంకల కృష్ణ, చింతల మహిపాల్‌రెడ్డి, అతహర్‌పాషా తదితరులున్నారు.

# జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ, యువతి మృతి





*మునగాల ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

అర్ధరాత్రి 65వ నెంబర్ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న సంఘటనలో యువతీ మృతి చెందగా, యువకునికి గాయాలైన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులోచోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, తుందూరు గ్రామానికి చెందిన చెడే యశస్విని (24) గత 3 సంవత్సరాల నుండి హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ హాస్టల్ లో ఉంటుందన్నారు.తన తల్లిదండ్రులు, తమ్ముడు స్వగ్రామం తుందూరులో వ్యవసాయం చేస్తూ జీవనం గడిపేవారు. గురువారం చేడే యశస్విని తన తండ్రి కోసం బుల్లెట్టు ద్విచక్ర వాహనం కొనుగోలు చేసి అట్టి ద్విచక్ర వాహనాన్ని తన తండ్రికి బహుమతిగా ఇవ్వడానికి తన స్వాగ్రామంలో తనసొంత నివాసానికి తీసుకు వెళ్లడానికి తనతోపాటు సహచర ఉద్యోగిగా పనిచేస్తున్న బడ్డుకొండ అచ్యుతా కుమార్ సహాయంతో గురువారం రాత్రి7 గంటల సమయంలో ఇరువురు హైదరాబాదు నుంచి తుందూరు గ్రామం బయలుదేరినారు. రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారు వద్దకు రాగా అంతకుముందే రోడ్డు మీద చనిపోయి ఉన్న గేదెకు బుల్లెట్ వాహనం వేగంగా వచ్చి డి కొట్టడంతో యశస్విని నడిరోడ్డు మీద పడిపోగా , అదే సమయంలో విజయవాడ వైపు వెళుతున్న ఎంహెచ్16డిఆర్5251 నెంబర్ గల లారీని డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడిపినందున అదుపుతప్పి లారీ యశస్విని తలమీద నుండి వెళ్లడంతో ఆమె అక్కడికి అక్కడికే మృతి చెందింది. బుల్లెట్ నడుపుతున్న అచ్యుత్ కుమార్ స్వల్ప గాయాలు అయ్యాయి. లారీ డ్రైవర్ లారీని వదిలి పారిపోగా. మృతురాలు బాబాయి చాడే సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని మునగాల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఏఎస్ఐ దార .వెంకటరత్నం తెలిపారు, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో యువతి మృతదేహాన్ని శవా పంచనామా నిర్వహించి అంత్యక్రియల నిమిత్తం ఫిర్యాదుదారునికి మృతదేహాన్ని అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి

### కేసు నమోదు



**చింతపల్లి ఏప్రిల్ 26 ప్రభాత వార్త:** అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల కేంద్రానికి చెందిన గండికోట మురళి సరస్వతీలు గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు ప్రతిరోజు మాదిరిగానే శుక్రవారం కూడా కూలి పనుల నిమిత్తం వెళ్ళగా వేసవి సెలవులు కావడంతో కుమారుడు సతీష్ ఆరు సంవత్సరాలు ఇంటి వద్ద ఆడుకుంటున్నాడు. తల్లిదండ్రులు ఇరువురు వ్యవసాయ పనులకు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చి కుమారుని వెతకగాఎక్కడ కనబడకపోవడంతో సంపులో విగత జీవిగా పడి ఉన్నాడు. వెంటనే గమనించి బాలుని సంపులో నుంచి తీసి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు తెలిపారు. బాలుని తల్లి దండ్రులు ఇరువురు కూలి పనులకు వెళ్ళగా బాలుని నాయనమ్మ గండికోట అంజమ్మ, బాబాయి గండికోట శీను తోపాటు మామలు గోగుల జగన్ గోగుల స్వామీలు ఇంటి వద్ద ఉన్నారు. తమ కుమారుడిని మృతికి వీరే కారణము అని తల్లి సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బాలుడి మృతి పై పూర్తిస్థాయిలో విచారణ జరిపితే కానీ అసలు నిజాలు బయటికి వచ్చే అవకాశం లేదు పోలీసులు కలగజేసుకొని పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# ఆలేరు, కొల్లూరులో దొంగతనాలు

### తాళాలు వేసిఉన్న ఇండ్లే లక్ష ్యంగా దోపిడీలు



**ఆలేరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త**న ఆలేరు, కొల్లూరులో శుక్రవారం అర్ధరాత్రి దాటాక దొంగతనాలు జరిగాయి. తాళాలు వేసిఉన్న ఇండ్లు, దుకాణాలే లక్ష ్యంగా దొంగతనాలు జరిగాయి. శుక్రవారం అర్ధరాత్రి దాటాక 13 గంటల మధ్య దొంగతనాలు జరిగినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఆలేరులో ప్రధాన రహదారికి అతి సమీపంలో గాయత్రి సహకార అర్బన్ బ్యాంకు ఎదురుగా ఉన్న ఓం కాశీనాథ జ్యువెల్లర్స్ దుకాణం షట్టరు పైకెత్తి దోపిడీకి పాల్పడ్డారు. 1.5 కిలోల వెండి, రూ.6వేల నగదు, స్వల్ప పరిమాణంలో బంగారు నగలు ఎత్తుకెళ్లారు. కొల్లూరులో జనగాం సత్తిరెడ్డి, వెల్లంకి రవీందర్రెడ్డి ఇండ్ల తాళాలు పగులగొట్టి రూ.30వేల నగదు, స్వల్ప పరిమాణంలో వెండి నగలు ఎత్తుకెళ్లారు. ఇదే సమయంలో మోటకొండూరు మండలం మాటూరులో తాళాలు వేసిఉన్న ఏడు ఇండ్లలో దొంగతనాలు జరిగాయి. ఆలేరు, కొల్లూరు, మాటూరులో దొంగతనాలకు పాల్పడిన వారంత ఒక్కటేనా అనే అనుమాలు రేకెత్తుతున్నాయి. పోలీసులు డాగ్ స్కాడ్తో తనిఖీలు జరిపించారు. రెండు ద్విచక్ర వాహనాలపైన ఆరుగురు వచ్చి దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు బావిస్తున్నారు. దొంగతనాలు జరిగిన ఇండ్లను యాదాద్రి డిసిపి రమేష్ కుమార్, సీఐ ఎం. కొండల్ రావు, పరిశీలించారు. ఆలేరు, కొల్లూరులో దొంగతనాల విషయమై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె. రజనీకర్ చెప్పారు

# దొంగలొస్తారు తస్మాత్ జాగ్రత్త !

### ప్రజలకు పోలీస్ శాఖ సూచనలు...

### ఎస్ఐ యాదయ్య



**చింతపల్లి ఏప్రిల్26, ప్రభాతవార్త:** వేసవి సెలవులు దృష్ట్యా మండలంలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసినట్టు చింతపల్లి ఎస్ ఐ యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో పెళ్లిళ్ళ కు , విహార యాత్రలకు ఎక్కువరోజులు వెళ్ళేవారి ఇళ్ళ కు తాళాలు వేసి ఉండటంతో ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. పట్టణాల్లోని కాలనీలల్లో ,గ్రామాల్లో అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎక్కువ రోజులు తాళం వేసి టూర్ లకు వెళ్ళేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని విలువైన వస్తువులు, నగదు , బంగారం ఆభరణాలు ఇంటిలో ఉంచకుండా వాటిని బ్యాంకు లాకర్లు తెలిసిన వారి ఇళ్ళలో భద్రపరుచుకోవాలని కోరారు . ఆరు బయట డాబాల పైన నిద్రించేవారు మెడలో ,ఇంట్లో బంగారు ఆభరణాలు జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు . ఇంటి పరిసరాల్లో కాలనీలలోని కూడల్లులో , షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తరుచూ మొబైల్ యాప్ ద్వారా సీసీకెమెరా దృశ్యాలు వీక్షించాలని ఎవరిమీద్దైనా అనుమానం వస్తే తక్షణ సహాయం కోసం 100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని ఊరికి వెళ్ళేటప్పుడు నమ్మకమైన వారికి గాని, స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని సమాచారం ఇవ్వాలని నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే నియమించు కోవా లన్నారు. పెళ్లిల్లు, శుభ కార్యాల్లో బంధువుల్లా వ్యవహరించి దృష్టి మరల్చి దొంగతనాలు చేసే గ్యాంగులతో అలెర్టుగా ఉండాలన్నారు . రోడ్లపై వెలుతున్న ఒంటరి మహిళల ను టార్గెట్ గా చేసుకుని చైన్స్నాచింగ్‌ల కు పాల్పడే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు . పోలీసు శాఖ అదికారుల సూచనలు పాటించి దొంగతనాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని ఎస్ ఐ కోరారు..

## నేరాలు-దారుణాలు

# చెరువులో పడి వ్యక్తి మృతి

*అనంతగిరి ఏప్రిల్ 26 ప్రభాత వార్త:*



ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వాయిల సింగారంలో చోటు చేసుకుంది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన దేవులపల్లి రామ్మూర్తి (45) గేదలును వెతికే క్రమంలో ప్రమాదపుశాత్తు కాలు జారీ చెరువులో పడిపోయాడు.రామ్మూర్తికి ఈత రాకపోవడంతో ఊపిరాడక మృతి చెందాడనీ అన్నారు.సాయంత్రం వరకు రామ్మూర్తి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతుకులాట ప్రారంభించారు.ఎక్కడ రామ్మూర్తి ఆచూకీ లభ్యం కాకపోవడంతో నిరాశ చెందారు.ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున చెరువులో రామ్మూర్తి మృగదేహం తెలియ డడం గమనించిన గ్రామస్తులు బయటకి తీసి పోలీసులకు సమాచారం అందించారు.కాగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కోదాడలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.మృతుడికి భార్య,కుమారుడు,కూతురు ఉన్నారు.

# గుండెపోటుతో యువకుడు మృతి

*.,తుంగతుర్తి ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో చోటుచేసుకుంది బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యువకుడు వగలగాని. నరహరి (32) రాత్రి చేతిలో నొప్పి రావడంతో తుంగతుర్తి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు అక్కడ వైద్యుడు సూర్యాపేట ఏరియా హాస్పిటల్కు తీసుకు వెళ్లాల్సిందిగా చెప్పడంతోదీంతో నరహరిని సూర్యాపేటకు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు ,ఆవుల కోమరవెల్లి ,సుదర్శన్ మేడుదల వీరన్న .శ్రీను తదితరులు మృతదేహాన్ని సందర్శించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మాటూరు గ్రామంలో దొంగల బీబత్సవం

*మోటకొండూర్ ఏ్రిల్ 26 ప్రభాతవార్తన*

మండల పరిధిలోని మాటూరు గ్రామంలో శనివారం తెల్లవారుజామున 2నుండి 3 గంటల ప్రాంతంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తూ 7 ఇళ్లలో దొంగతనంనకు పాల్పడ్డారని ఎస్ ఐ ఉపేందర్ తెలిపారు 50 తులాల వెండి, 80వేల రూపాయల నగదు ,వెండి నగదు మొత్తం విలువ 1లక్ష 10వేలు ఉంటుందని అన్నారు ఏ సీ పి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో క్లూస్ టీమ్‌లు వేలిముద్రలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:*

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఈనెల 27వ తేదీ ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఐబిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ , తిరుమలగిరి సాగర్ మండలం మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ తెలిపారు. శనివారం హాలియాలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు కార్యక్రమానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జై వీ రెడ్డి లు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి గిరిజన సోదరులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**మునగాల ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ఈనెల 27న వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల టిఆర్ఎస్ నాయకులు తోగరు .రమేష్ కందిబండ.సత్యనారాయణ ఉడుం .కృష్ణ తదితరులు కోరారు. మండలం నుంచి భారీగా జన సమీకరణ చేస్తున్నామన్నారు. టిఆర్ఎస్ అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సభ ప్రాధాన్యత సంతరించుకున్నందున ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. కాంగ్రెస్ పాలన



పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. ఇచ్చిన హామీలు అమలు జరపటంలో ప్రభుత్వము విఫలమైందన్నారు. భారత రాష్ట్ర సమితి పాలనను ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు.



సభకు తరలేముందు గ్రామ గ్రామాన తెలంగాణ జెండా ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్పి.రామయ్య, నాగేశ్వరరావు, నాగిరెడ్డి, నరసింహారావు ,రాజేష్ ,సైదా పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను అంతమొందించాలి

**డిండి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థల వైఫల్యం కారణంగానే కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసారని, కేంద్రం ప్రభుత్వం నష్టనివారణ చర్యలకై పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి అన్నారు. శనివారం డిండి మండల కేంద్రంలో హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై కొవ్వొత్తులతో ప్రదర్శన,ర్యాలీ నిర్వహించారు. అనంతరంఉగ్రదాడిలో మరణించిన భారత పౌరులకు నివాళులు అర్పించారు. కనకాచారి మాట్లాడుతూ చనిపోయిన వారికీ కోటి రూపాయలు, గాయపడిన పౌరులకు రూ.25 లక్షల నష్ట పరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. కాశ్మీర్లో పర్యాటకు లను కిరాతకంగా చంపిన జిహాదీ పాక్ ప్రేరేపిత లస్కరే తోయిబా



ఉగ్రవాదులను గుర్తించి అంతమొం దించాలని, ఉగ్రదాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఒంటరి చేయాలని, వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సామాన్య పౌరులపై ఉగ్రవాదులు దాడులు హేయమైన చర్య అని, ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లో అలజడి సృష్టించడమే పాక్ ప్రధాన ఉదేశ్యమని, ఉగ్రవా దాన్ని కట్టడి చేయడంలో కేంద్రం ప్రభుత్వం విఫలం చెందిందని ధ్వజమెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న పౌరులంతా ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండించాలని కనకాచారి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సాకులు చెప్పి తప్పించుకొనే ప్రయత్నం చేయకుండా పాకిస్తాన్ కీ తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో గాయలైన వారికీ కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలు ముక్తఖంటంతో ఈ చర్యను వ్యతిరేకిస్తూ మద్దతు పలుకుతున్నా యన్నారు. మృతి చెందిన భారత పౌరుల కుటుంబాలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )డిండి మండల సమితి పక్షాన ప్రగాఢ సానుభూతిని,సంతాపం వ్యక్తం చేశారు.మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం దీటుగా పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె సైలేష్, కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు, ఎలిమినేటి హుస్సేన్, నాయకులు వంకేశ్వరం చక్రి, నూతనగంటి హనుమంత్, బూసిపాక లింగమయ్య, జవహర్ లాల్, సూరిగి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ 25 రజతోత్సవ సభ

**చందంపేట ప్రభాత వార్త ఏప్రిల్ 27**

చందంపేట మండలం నుండి నేడు జరగనున్న వరంగల్ పార్టీ 25వ రజతోత్సవ బహిరంగ సభ చందంపేట మండలం నుండి అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ వరంగల్ సభకు పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ విజయవంతం చేయాలని తెలంగాణ పోరాటాన్ని ఆపేది లేదని జరుగుతున్న ఈ యొక్క ప్రభుత్వ హయాంలో ప్రజల ను పెట్టే ఇబ్బందులను అన్నిటిని ఎదుర్కోవాలని ఈ యొక్క సభ ద్వారా తెలియజేయాలని కెసిఆర్ పిలుపుమేరకే ప్రజలే బుద్ధి చెప్పాలని ఈ యొక్క భారీ సభ వల్ల ప్రభుత్వానికి బుద్ధి చెప్పేటట్టు తెలిపారు ఈ యొక్క సభకు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ మండల కార్యకర్తలు అధిక పార్టీ నాయకులు అధికసంఖ్యలో తరలిరావాలని తెలిపారు నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రవీందర్ కుమార్ మండల నాయకులు యాసాని రాజవర్ధన్ రెడ్డి జరుకుల లోక్యానాయక్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ రామావత్ మోహన్ లాల్ మాజీ సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ పోలగోని సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ లో మినీ జాబ్ మేళా

**నల్గొండ. ఏప్రిల్ 26. ప్రభాతవార్త**

నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు పలు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలను కల్పించుటకు 29 4 2025 న. ఉదయం10.30 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము ఐటిఐ క్యాంపస్ నల్గొండలో జాబ్ మేళా నిర్వహించినట్లు నల్గొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీమతి ఎస్ పద్మ తెలిపారుఇటు జాబ్ మేళాలో ఎంపిక కాబడిన వారు నల్గొండ హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయవలసి ఉంటుంది వారికి నెల జీతం నెలకు రూపాయలు పదివేల నుండి 25 వేల వరకు ఉంటుంది ఇట్టి ఉద్యోగాలకు ఓ్ర నుండి డిగ్రీ ఐటిఐ డిప్లమా ఎలక్ట్రానిక్స్ మరియు బీటెక్ ఈసి చదివిన 18 నుండి 35 సంవత్సరాల వయసు గలవారు అర్హులు ఆసక్తి గలవారు తమ యొక్క బయోడేటా మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఐటిఐ క్యాంపస్ నల్గొండకు హాజరు కాగలరు.

## మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాత వార్త:**

మండలం లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. అన్ని గ్రామాల్లో వేడుకలను జరపాలన్నారు. జెండాలను ఆవిష్కరించి గ్రామ వీధుల్లో భారీ ర్యాలీలు చేపట్టి సభలు సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్మికుల పండుగను ఘనంగా నిర్వహించి సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారన్నారు. కార్మికుల సమగ్ర చట్టం అమలు చేయాలన్నారు. కార్మికుల చట్టాల అమలులో పాలకులు నిరక్ష ్యం చేస్తున్నారన్నారు. చట్టాల అమలు సమస్యల పరిష్కారంపై ఉద్యమించాలన్నారు.

## డిండి యువత చేయూత



**డిండి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 22 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడిన విషయం విదితమే. ఎదురు రామంజీ మరణించటం తో రూ. 10వేలను వారికుటుంబ సబ్యులకి ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఏ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యుమ్,కొంపల్లి వేణుగోపాల్, కొ్రట మధుదుబ్బ రవి, గౌస్,గుర్రం శేఖర్, కటికర్ల లింగమయ్య, మునగపాటి శ్రీను, చింతపల్లి నరేష్, సింకారు సైదా, బికుమాండ్ల రంగయ్య, నూకం అంజనేయులు, బోల్లే శైలెష్, పులిగిల్ల శ్రీపతిరావు, రమేష్ గోల్డ్, మాడిసెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ




## ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

202526 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను నేడు ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ సాయిశ్వరి తెలిపారు. ఆరవ తరగతిలో ప్రవేశానికి 57 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుంది అన్నారు. ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం రెండు గంటలకు నాలుగు గంటల వరకు జరుగుతుందన్నారు. 20 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు ఏర్పాటులో సిద్ధం చేశామన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

## ఐకెపి కేంద్రాన్ని పరిశీలించిన సీఈవో



**నడిగూడెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెంలో నర్సరీని శనివారం జిల్లా పరిషత్ సీఈవో, డి ఆర్ డి ఎ ప్రాజెక్టు డైరెక్టర్ అప్పారావు పరిశీలించారు. ఎన్ని మొక్కలు పెంచుతున్నారు వాటి పరిస్థితి చూశారు. మొక్కల పెంపకంలో ఈ వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త పడాలన్నారు. అదేవిధంగా నారాయణపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు ఏ మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేశారనే విషయమై రికార్డ్స్ పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులకు పలు సూచనలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున జాగ్రత్త పడాలన్నారు. పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దాసరి సంజీవయ్య, ఏపీఎం రామలక్ష్మి ్ర, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమా రెడ్డి, సంఘ బంధం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతి ట్రస్టు సేవలు అభినందనీయం.



**కోదాడ ఏప్రిల్ 26 , ప్రభాతవార్త :**

పేదల ఆకలి తీర్చేందుకు స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న అన్నదానానికి దాతలు సహకరించడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్, ట్రస్ట్ గౌరవ సలహాదారులు పైడిమర్రి సత్తిబాబు అన్నారు. శనివారం స్థానిక రంగా థియేటర్ ఆవరణలో అర్వపల్లి భద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ట్రస్టు సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆదుకోవడంలో మానసిక సంతృప్తి ఉంటుందని, పేదల ఆకలి తీర్చేందుకు దాతలు చొరవ తీసుకొని ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో చారుగండ్ల రాజశేఖర్, పందిరి సత్యనారాయణ, రవికుమార్, రాయపూడి వెంకటనారాయణ, యాద సుధాకర్, వెంపటి వెంకటనారాయణ, పత్తి నరేందర్, సాయి, కొత్తూరు శ్రీనివాసరావు, వంగవీటి లోకేష్, బందారు శ్రీనివాసరావు, రామకృష్ణ,

# సిపిఎం పార్టీ మహా ధర్నా పాదయాత్రను జయప్రదం చేయాలి



*ఆత్మకూరు (ఎం) ఏప్రిల్ 26 ప్రభాత వార్త*

: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే మహాధర్నా, పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు దాసరి పాండు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో రచ్చ గోవర్ధన్ అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ పార్టీలు మారినా పాలకులు మారిన ప్రజల సమస్యలు పరిష్కారం కావడంలేదని గ్రామాల్లో స్థానికంగా రోడ్లు, భవనాలు, వ్యక్తిగతమైన సమస్యలు అన్ని రకాల పెన్షన్లు, రేషన్ కార్డులు లేక ఏళ్ల తరబడిగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామని చెప్పిన ఏ ఒక్కటి ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన ఉంటుందని రేషన్ కార్డులు పెన్షన్లు అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరం పైబడుతున్న నేటికీ ఏ ఒక్క నిత్యావసర వస్తువులు సమస్య పరిష్కారం కాలేదని అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని కేవలం ఉచిత బస్సు అమలు చేస్తూ అసంపూర్తిగా కొన్ని సంక్షేమ పథకాలు ఉన్నాయని గత ప్రభుత్వం లాగానే పెట్టుబడుదారి కార్పొరేట్ విధానాలు అమలు చేస్తున్నదని పేదల సంక్షేమాన్ని పేద మద్దతు ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని చిత్తశుద్ధితో పెండింగ్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ మండల కార్యదర్శి వేముల బిక్షం, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మల్లెల శ్రీశైలం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ధరణి కష్టాలు తొలగించేందుకే భూభారతి

*ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి*



బీబీనగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:వివాదరహిత భూ విధానం తేవాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణితో మోసం చేసిందన్నారు. భూభారతి తో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరణిపై పోరాటం చేసామన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి అధికారంలో రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపి కొత్త చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారు, ఇచ్చిన మాట ప్రకారం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూభద్రత కల్పిస్తామని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని అన్నారు. ఓ సమస్య ఉన్న ప్రతి రైతుకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. భూభారతి పోర్టల్ సామాన్య రైతుకు అర్థమయ్యేలా ఉన్నదని తెలిపారు. రైతాంగానికి భరోసానిస్తూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించడం జరిగిందని అన్నారు. రైతుల భూములు పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అని దానికి ఎవరు ఆందోళన చదవాల్సిన అవసరం లేదన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి భూ సమస్యలు లేకుండా చూస్తారన్నారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు ఇతర నిపుణులతో చర్చించి భూపారతి చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా రూపొందించిందని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కులను కాపాడేలా కష్టాలను తీర్చేలా భూ హక్కుల చట్టం భూభారతి తీసుకొచ్చిందని, ఇకపై భూ సమస్య ఉండవని అన్నారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి ఆపిల్ వ్యవస్థను పొందుపరిచారన్నారు. భూ సమస్యల పరిష్కారానికి వీలుగా తాసిల్దార్ స్థాయి నుంచి సీసీఎల్ఏ వరకు భూ సమస్యను పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే భూదార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నంబర్ తో పాటు హద్దులతో మ్యాపును రూపొందించి పాసుబుక్కులో ఉంచుతామన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి రైతుకు అర్థమయ్యే విధంగా సెక్షన్ల వారీగా భూభారతి చట్టాన్ని రైతులకు క్షుణంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. గ్రామాలలో అవగాహన లేని రైతులకు భూభారతి చట్టంతో అవగాహన కల్పించి భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూభారత్ చట్టం ద్వారా సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఇకపై గ్రామ మండల జిల్లా స్థాయిలో భూ సమస్య లేదు అని ప్రకటించే వరకు జిల్లా యంత్రాంగం జవాబుదారితనంతో పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. భూభారతి భూ సమస్య పరిష్కారానికి మంచి చట్టమని రెవెన్యూ అధికారులు కూడా భూభారత చట్టం ద్వారా ప్రజల సమస్యల పరిశీలించేందుకు ఈ చట్టాలు సులభతరంగా న్యాయబద్ధంగా ఉందన్నారు. ధరణిలో అప్పిల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్టుకు మాత్రమే వెళ్ళవలసి వచ్చేది అన్నారు. ఇప్పుడు భూభారత చట్టం ద్వారా రెండు అంచల ఆప్పిల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయి అన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూభారతి చట్టం ద్వారా తగిన న్యాయం జరుగుతుందని రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. ఇకపై భూముల సర్వే నంబర్లు నమోదు చేయడమే కాకుండా సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ కంప్యూటరికరణ చేస్తామని భూభద్రతకై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు. అనంతరం భూభారతి చట్టంకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన ఆరు లక్షల 94 వేల రూపాయల చెక్కులను 24 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ భగత్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, సీనియర్ నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి, సంధిగారి బసవయ్య, బండారు ఆగమయ్య, దండెం ప్రభాకర్, కడెం రాజేష్ బాబు, మన్నే బాలరాజు, ఆల్వా రామకృష్ణారెడ్డి, బెండ ప్రవీణ్, మంగ అశోక్, కాసుల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బద్దం వాసుదేవరెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, సోమ శివకుమార్, ఉప్పలంచే శ్రీకాంత్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# అంగరంగ వైభవంగాకల్యాణ మహోత్సవం వేడుకలు

*గుండాల ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అర్చకులు కృష్ణమోహనచార్యులు ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవ ఆగరుపద్ధతిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమహోత్సవ వేడుకలనుఘనంగానిర్వహించారు. విశ్వకేసనఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, యజ్ఞోపవితాధారణం, మాంగళ్యాధారణ ఘనంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు .స్వామి వారి కల్యాణ మహోత్సవానికి సహకరించిన దాతలను సన్మానించి మాట్లాడుతూ ఆలయా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో గోడిశాల నాగరాజుమణిమాల, తోట రవి పద్మ, డేగల శ్రీనుస్వర్ణలత, కందుకూరి చందు, గోలి చిన్న లక్ష్మయ్య సువర్ణ, గోలి యాదగిరిలక్ష్మి, వారాల వెంకటేశ్వర్లు, కడారి శ్రీశైలం రమా, రాగం శ్రీనురజిత, గొట్టె వెంకటేష్విజయా, బుర్ర గణేష్, మోత్కూరు నవీన్ చారి, నోముల భిక్షమయ్య, కడారి వెంకన్న, మామిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల స్టిక్కర్స్ ను ఆవిష్కరించిన గొంగిడి



*భువనగిరి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :*

బి ఆర్ ఎస్ వి నాయకులు ఒగ్గు మల్లేశం రూపొందించిన నేటి బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభ వాహన స్టిక్కర్ ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె బిఆర్ఎస్వి నేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ రజతోత్సవ సభకుపెద్ద ఎత్తునజనాలనుతరలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సందీప్, సాగర్, సంజయ్, కళ్యాణ్, సోను, సన్నీ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకే ఇవ్వాలి

**మోత్కూర్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికే ఇందిరమ్మ ఇండ్లుఇస్తున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గూడ మధుసూదన్ యాదవ్ ఆరోపించారు. శనివారం అయినా మోత్కూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ నాయకులు చెప్పు చేతుల్లో ఇందిరమ్మ కమిటీల పేరు మీద లబ్ధిదారులను గుర్తిస్తూ నిజమైన పేదలకు ఇల్లు దక్కకుండా చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఒక వైపు గుడిసె లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని రాజకీయాల కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే మంజూరు చేస్తున్నారని గూడ మధుసూదన్ యాదవ్ ఆరోపించారు. నిరుపేదలకు ఇల్లు కేటాయించకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

# రైతులకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

కనగల్/చండూరు,26ఏప్రిల్,ప్రభాతవార్త: భూ భారతి చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేసి రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ యంత్రాంగం పని చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.కనగల్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారంకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసువచ్చిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ధరణిలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని ఎలాంటి అవినీతికి పాల్పడకుండా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూములు సర్వేచేసి మ్యుటేషన్ చేసినట్లయితే ఎలాంటి వివాదాలకు అవకాశం



ఉండదన్నారు. ఎకరం భూమికూడా కాపాడుతామన్నారు.మోఖా మీద ఉన్న రైతులకు హక్కు కల్పించడమే భూ భారతి ఉద్దేశమని,అందువల్ల రైతులు వారి భూములకు సంబంధించిన పూర్తి వివరాలను కలిగి ఉండటమే కాక మోకాపై ఉండాలని కోరారు.దరణి పోర్టల్లో అనుభవదారుకాలం కాలేదని,భూ భారతి చట్టంలో 4వ సెక్షన్లో అనుభవదారు కాలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ధరఖాస్తు చేసుకుంటే నిజమైన భూమి పట్టాదారుని గుర్తించి సవరించడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో ఏదైనా తప్పులు ఉంటే సరిచేసే అవకాశం ఉండేదికాదని, భూ భారతిలో ఆర్డీవో,జిల్లా కలెక్టర్ స్థాయిలో సవరించే అధికారం ఉందన్నారు.భూ సేకరణ ద్వారా సేకరించిన భూములలో ఎంజాయ్‌మెంట్ సర్వేను తప్పనిసరిగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు రైతులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు చెప్పారు.నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి భూ భారతి చట్టం ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సదస్సుకు తహసీల్దార్ పద్మ అధ్యక్షత వహించగా, మండల స్థాయి అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# అమరుల సంస్మరణ సభ జయప్రదం చేయాలి

గట్టుప్పల,26ఏప్రిల్,ప్రభాతవార్త: ఈ నెల 30న గట్టుప్పల మండల కేంద్రంలోని ఎస్వీఎల్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే అమరుల సంస్మరణ సభ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. .గట్టుప్పల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఉధృత పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పాలకులు మారినా ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారిందని పాలక ప్రభుత్వాలను విమర్శించారు.బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వంలోని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా



పని చేస్తుందన్నారు.జిల్లాలో పలు భూ సమస్యలు ఉన్నాయని,ఇళ్లస్థలాలకోసం ప్రజలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు పరిష్కరించలేదన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధనకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను వాడవాడల ఘనంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం,చాపల మారయ్య,మండల నాయకులు బొట్టు శివకుమార్,కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం,ఖమ్మం రాములు,టేకుమట్ల కృష్ణ,రావుల నరసింహ,అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం,పెదగాని నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సమావేశం

మర్రిగూడ,26ఏప్రిల్,ప్రభాతవార్త: మండలంలోని శివన్నగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు.ఆలయ నిర్మాణం,నిధుల సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు.శివన్నగూడెం గ్రామంలో అపూర్వంగా నిర్మాణం అవుతున్న ఈ ఆలయానికి వందల ఏళ్ల చరిత్ర ఉన్నది.చుట్టు పక్కల గ్రామాలకు సైతం ఈ ఆలయం ప్రసిద్ధి గాంచిన పురాతన ఆలయంగా కోరిన కోర్కెలు, జీవితంలో అభయమిచ్చే కోట్లగూడెం ఆంజనేయస్వామి చాలా ఏండ్లనుండి నిర్మాణానికి నోచుకోలేదు.



కొంతమంది శివన్నగూడ గ్రామానికి చెందిన పెద్దల నిర్ణయం మేరకు,అదేవిధంగా దేవాదాయ శాఖవారి సహకారంతో నేడు ఆలయం రూపుద్దిద్దుకుంది.శివన్నగూడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టుకు అతి చేరువలో ఉన్న ఈ ఆలయం భవిష్యత్తులో టూరిస్టులకు సందర్శనగా నిలువనుంది.ఇప్పటివరకు ఆలయ నిర్మాణానికి రూ.50లక్షల వరకు వెచ్చించి నిర్మాణపనులు చేపట్టగా,పూర్తి నిర్మాణానికి కావాల్సిన నిధులకోసం సేకరించే కార్యాచరణని ఆలయ ప్రాంగణంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ మిడిమాలపు శ్రీనివాస్‌రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మారేపల్లి గిరిధరాచార్యులు,కో కన్వీనర్ దాసరి గోపాల్,మాకం చెన్నకేశవులు,మంచికంటి రాజు,కమిటీ సభ్యులు మిడిమాలపు యాదగిరిరెడ్డి, మాకం గంగాధర్ నేత,గ్రామ పెద్దలు వంగాల రవీందర్‌రెడ్డి,సంకబుడ్డి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ కాలనీకి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

చండూరు,26ఏప్రిల్,ప్రభాతవార్త: చండూరు మున్సిపాలిటీలో గల రాజీవ్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా త్రీఫేస్ కరెంటు లేక లోవోల్టేజి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న మగ్గం నేస్తున్న పద్మశాలిలకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో శనివారం త్రీఫేస్ కరెంట్ సరఫరా అయ్యేలా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి లోవోల్టేజి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా కాలనీవాసులంతా ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,చండూరు మున్సిపాలిటీ మాజీ



వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్‌లుఏ కల్పికొండ పారిజాత జనార్ధన్,నల్లగంటి మల్లేశం,కల్లెట్ల మారయ్య,కారింగు రామ్మూర్తి,బూతరాజు వేణు,బెల్లంకొండ శేఖర్,గండూరి జనార్ధన్,భూతరాజు దశరథ,ఇరిగి వెంకటేశం,గంజి వెంకటేశం,మహిళా అధ్యక్షురాల్లు గంగు రమాదేవి,పల్లవి,కాలనీలోని మగ్గం యజమానులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

# హెల్మెట్ లేకపోతే జరిమానా తప్పదు

: మునుగోడు ఎస్సై రవి హెచ్చరిక



**మునుగోడు ఏప్రిల్ 26 ప్రభాత వార్త** వాహనం నడిపేటప్పుడు వాహనదారులకి హెల్మెట్ లేకపోతే జరిమానా తప్పదని మునుగోడు ఎస్సై ఇరుగు రవి వాహనదారులను హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో శనివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. హెల్మెట్ ఉపయోగం లేకుండా ప్రయాణించడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని,తమ కుటుంబ పెద్దలను కోల్పోయి దుఃఖానికి గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వాహనదారుడు తాను హెల్మెట్ వాడడమే కాకుండా ఇతరులకు కూడా హెల్మెట్ ఉపయోగంపై చైతన్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీరాంజనేయులు, నాగేశ్వరరావు, రమణారెడ్డి, రాము, వెంకన్న, బాలాజీ, సతీష్ పాల్గొన్నారున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మునుగోడు ఏప్రిల్ 27 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ హైస్కూల్ 200708 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించి, విద్యా దశలో గడిపిన మధురమైన జ్ఞాపకాలను మళ్లీ గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రేవల్లి ప్రవీణ్, యాట తేజ, ఉప్పల అభిలాష్, ప్రేమ్ కుమార్, లింగస్వామి, సుమన్, మహేష్, మమత, కీర్తి, హరిత తదితరులు పాల్గొని ఈ వేడుకను మరింత ఉత్సాహంగా మార్చారు.

# దేశ భద్రతపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించవద్దు



చండూరు,26ఏప్రిల్,ప్రభాతవార్త: పాకిస్తాన్ ప్రేమికులను అరెస్టు చేసి పాకిస్తాన్ పంపించాలని,దేశ భద్రతకు సంబంధించిన విషయాలలో అనుచితవ్యాఖ్యలు చేసే ఎంతటివారినైనా ఉపేక్షించవద్దని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చండూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పందుల సత్యం గౌడ్,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ధరఖాస్తు అందించారు.ఇకపై భారత్‌పై,భారత రక్షకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎవరినీ వదిలిపెట్టవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి,జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్,అన్నేపర్తి యాదగిరి,బోడ ఆంజనేయులు, సీనియర్ నాయకులు చెనగాని శేఖర్,మంచుకొండ సాగర్,వల్లెగొని చంద్రమౌళి,బూతు అధ్యక్షులు చెరుపల్లి కృష్ణ,చిట్టిప్రోలు వెంకటేశం,భూతరాజు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలి

మే డే ను జయప్రదం చేయండి -చినపాక లక్ష్మీనారాయణ .

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 26** మే డే స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సిఐటియు నార్కెట్ పల్లి మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం బి జానయ్య అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మే1న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని మండలంలో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఆ మేడే అమరవీరుల స్ఫూర్తితో వారు సాధించిన హక్కులపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.77 ఏండ్ల స్వతంత్ర భారతంలో కార్మికుల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని అన్నారు.ఈ ప్రైవేటీకరణతో సామాజిక న్యాయం దెబ్బతింటుందని రిజర్వేషన్లు రద్దు అవుతాయని ఆవేదన



వ్యక్తం చేశారు.ఇప్పటికే ధరలు అవకాశాన్ని అంటుతుంటే మళ్లీ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 11ఏళ్ల బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల మధ్యన కుల మతాల పేరుతో విభజన సృష్టించి రాజకీయం పబ్బం గడుపుతుందని అన్నారు.మోడీ విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనే మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె అని అన్నారు.145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరిగే ఈ దేశభక్తియుత సమ్మెలోకార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న,నాయకులు చింత సంగీత,లింగాల నరసమ్మ, చెరుకు శ్రీకాంత్, మారయ్య,యాదయ్య, అంజయ్య,శ్యామల, పవిత్ర, ఎల్లమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నిరవధిక సమ్మె

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 26




మహాత్మా గాంధీ యూనివర్సిటీ లోని ఫైనాన్స్ మరియు బడ్జెట్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ధర్నా నిరవధిక సమ్మె కొనసాగుతుంది.నిరసనలో పాల్గొని రెగ్యులరైజ్ విషయంపై ఎడ్యుకేషన్ మినిస్టర్ మరియు చీఫ్ మినిస్టర్ అయిన రేవంత్ రెడ్డి గారు త్వరగా స్పందించి ఒక మంచి నిర్ణయం తీసుకోవాలని, అధ్యాపకులకు న్యాయం చేయాలని 12 యూనివర్సిటీలో పనిచేస్తున్నటువంటి 1250 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ తో పాటు వారి కుటుంబ సభ్యులు గౌరవ ముఖ్యమంత్రి గారిని ఏ విధంగా అయితే గత టీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్స్ డిగ్రీ లెక్చరర్స్ మరియు పాలిటెక్నిక్ లెక్చరర్స్‌గా క్రమబద్ధీకరించి యూనివర్సిటీలో పనిచేస్తున్నటు వంటి 1250 మంది రెగ్యులరైజ్ చేయలేదు ఆ సమయంలో మా రెగ్యులరైజేషన్కు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్పందించి మేము అధికారంలోకి వస్తే మీకు రిజర్వ్ చేస్తామని పేర్కొన్నారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తామందరినీ వన్ టైం సెటిల్మెంట్ కింద రెగ్యులరైజ్ చేయాలని కోరారు.ఈ నిరసనలో డాక్టర్ శ్యాంసుందర్ రవీందర్ రెడ్డి శ్రీనివాసులు కిరణ్ కుమార్ మురళీమోహన్ రాంచందర్ మధుసూదన్ రెడ్డి బిక్షమయ్య ఆంజనేయులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలి



**చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై చేపట్టిన వంతెన నిర్మాణం సమయంలో వాహనాలను సర్వీస్ రోడ్, భువనగిరి రోడ్డుకు దారి మళ్లించడం జరిగిందని సిఐ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాపార వర్గాలు కూరగాయల, పూల బండ్లు, పండ్ల బండ్లు, టిఫిన్ సెంటర్, చికెన్ షాప్, ఆటో యజమానులు ట్రాఫిక్ అంత రాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో వ్యాపార వర్గాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ ధర్మ, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం శ్రవణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు వివాహా ఆహ్వాన పత్రిక



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 26** నార్కెట్పల్లి పట్టణానికి చెందిన నాయకులు వ్యాపారస్తులు బూరుగు జనార్దన్ తమ మనవడు యాద వెంకన్న సునీతల కుమారుడు సచిన్ వివాహానికి విచ్చేసి వధూదరులను ఆహ్వానించాలని కోరుతూ నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్‌తో కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ నెల 30న ఎస్ ఎన్ ఆర్ కళాకన్వెన్షన్ లో జరుగనున్న వివాహానికి రావాలని ఆహ్వానించారు.

## బి ఆర్ ఎస్ వెంట ఉద్యమకారులు ఎవరూ లేరు

చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



బిఆర్ఎస్ తో తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థి నాయకులు, ఉద్యోగస్తులు, కళాకారులు, మేధావులు ఎవరూ లేరని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటన్ వెంకన్న అన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు చిరుమర్తి లింగయ్యలు మాట్లాడుతూ సకలజనులు, సబ్బండ కులాలు మావంటే ఉన్నారని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆత్మగౌరం కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆత్మగౌరవం లేకపోవడంతో ప్రజలు బుద్ధి చెప్పి వారిని పదవి నుండి తొలగించారని అన్నారు. కొంతమంది రియల్ ఎస్టేట్ దారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వాన్ని పడగొడతామని బెదిరించడం వారికే చెల్లిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ప్రజల మండలం పొందుతుందని తెలిపారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్26** నిడమనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రైతులు, కూలీలు, హమాలీల ప్రజల దాహార్తి ( దప్పిక) తీర్చేందుకు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం చిన్న వీరయ్య, మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, ఉన్నం శ్రీనివాసరావు, మోసాల శ్రీను, యేసు, లింగయ్య, రైతులు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే వేముల వీరేశం, గాజుల సుకన్య శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపిన వార్డు ప్రజలు



**నకిరేకల్. ఏప్రిల్ 26. ప్రభాతవార్త** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుంచి నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ సంతోష్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేయిం చడం జరిగింది. కాలనీ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇండ్లు నిర్మాణం చేసుకొని నివసిస్తుండగా సీసీ రోడ్లు లేక చాలా ఇబ్బందికరంగా ఉండడం తో శాసనసభ్యులు వేముల వీరేశం ఎస్డిఎఫ్ నిధులు కేటాయించి సీసీ రోడ్డు వేయించినందుకు ఎమ్మెల్యే ని, వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ని కాలనీ ప్రజలు మనసు పూర్తిగా కృతజ్ఞతలు ధన్య వాదాలు తెలియజేస్తున్నా రూ గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్.

## ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షక కిట్ దోహదం..

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్. ఏప్రిల్ 26. ప్రభాతవార్త** గౌడ కార్మికులు ప్రమాదాల భారీన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్ ఉపయోగపడుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శనివారం నాడు నకిరేకల్ పట్టణంలోని శకుంతల పంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ పరిధిలోని 500 గౌడ సోదరులకు కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో. నల్గొండ జిల్లా ఎక్సైజ్ .సూపరిండెంట్. బి. సంతోష్ . నకిరేకల్ ఎక్సైజ్. సీఐ మల్లయ్య ..పి.ఎ.సి.ఎస్. చైర్మన్ వెంకటేశ్వరరావు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ కేతేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంప సాటి శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ లో చేరిక

చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మున్సిపాలిటీ కి 9వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి. గౌస్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, కూరెళ్ళ లింగస్వామి, ఆగు అశోక్, జిట్టా శేఖర్, ఆవుల ఆనంద్ , ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# వేసవిలో చోరీలు.. తస్మాత్‌జాగ్రత్త..

## వేసవి దృష్ట్యా జరిగే దొంగతనాలపై ప్రత్యేక దృష్టి : ఎస్పీ శరత్ చంద్రపవార్



**నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్26, ప్రభాతవార్త:** వేసవి సెలవులు దృష్ట్యా జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ట నిఘా కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో పెళ్లిళ్ళు కు , విహారయాత్రలకు ఎక్కువరోజులు వెళ్ళేవారి ఇళ్ళ కు తాళాలు వేసి ఉండటంతో ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. పట్టణాల్లోని కాలనీలల్లో ,గ్రామాల్లో అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎక్కువ రోజులు తాళం వేసి టూర్ లకు వెళ్ళేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని విలువైన వస్తువులు, నగదు , బంగారం ఆభరణాలు ఇంటిలో ఉంచకుండా వాటిని బ్యాంకు లాకర్లు తెలిసిన వారి ఇళ్ళలో భద్రపరుచుకోవాలని కోరారు . ఆరుబయట డాబాల పైన నిద్రించేవారు మెడలో ,ఇంట్లో బంగారు ఆభరణాలు జాగ్రత్తపరుచుకోవాలని సూచించారు .ఇంటి పరిసరాల్లో కాలనీలలోని కూడల్లులో , షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని డివిర్ లను దొంగలకు రహస్య ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు . తరుచూ మొబైల్ యాప్ ద్వారా సీసీకెమెరా దృశ్యాలు వీక్షించా లని ఎవరిమీదైనా అనుమానం వస్తే తక్షణ సహాయం కోసం 100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు .ఊరికి వెళ్ళేటప్పుడు నమ్ముకమైన వారికి గాని, స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని సమాచారం ఇవ్వాలని నమ్ముకమైన వాచ్ మెన్ లను మాత్రమే నియమించు కోవాలన్నారు.పెళ్లిల్లు, శుభకార్యాల్లో బంధువుల్లా వ్యవహరించి దృష్టిమరల్చి దొంగతనాలు చేసే గ్యాంగులతో అలెర్టుగా ఉండాలన్నారు . రోడ్లపై వెలుతున్న ఒంటరి మహిళల ను టార్గెట్ గా చేసుకుని చైన్‌స్నాచింగ్‌ల కు పాల్పడే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు . పోలీసు శాఖ అదికారుల సూచనలు పాటించి దొంగతనాల నియంత్రణకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆ ప్రకటనలో కోరారు.




# ధాన్యం సేకరణలో అప్రమత్తత అవసరం

## పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్



**నల్గొండ .ఏప్రిల్ 26 . ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వద్ద సేకరణ లో ఎంతో అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఉందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.శనివారం నాడు ఆయన ఈ మేరకు ఒ ప్రకటన విడుదల చేశారు. ఐ కే పి, పి ఏ సి ఎస్, ఎఫ్ పి వో ఇలా వద్ద సేకరణ కేంద్రం ఏదైనా..ఆయా సెంటర్ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండా లి. ప్యాడి ప్రొక్యూర్ మెంట్ సెంటర్ ఇన్ చార్జిలు గా ఎవరు ఉన్నా..ఆయా కేంద్రాల్లో ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే స్థానిక పోలీసుల కు ఫిర్యాదు చేయడమో..సూచన ప్రాయంగా చెప్పడమే సమాచారం అందించాలని రఘునందన్ స్పష్టం చేశారు. వద్ద కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వద్ద రైతుల వివరాలు, వివరాల తాలూకు రిజిస్టర్ లు ఉంటాయి కాబట్టి.ధాన్యం సేకరణ ముగిసే వరకు ఆయా రికార్డుల ను,పుస్తకాలను జాగ్రత్త గా కాపాడాల్సి న బాధ్యత సెంటర్ ఇన్ చార్జిదే .ఆయా సెంటర్ ల నిర్వాహకులు తమ తమ అధికారుల కు విషయం చెప్పడం లో..సూచనలు తీసుకోవడం లో శ్రద్ధ వహిస్తే.. మానసిక ఆందోళన కు తావు ఉండదని రఘునందన్ అభిప్రాయ పడ్డారు.రైతుల కు సౌకర్యాల ను ఏర్పాటు చేయడం లో కూడా ఆయా వద్ద సేకరణ కేంద్రాల నిర్వాహకులు చిత్త శుద్ధి తో శ్రద్ధ తీసుకోవాలని రఘునందన్ నిర్దేశించారు

# భూ భారతిలో సమస్యలకు పరిష్కారం







ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం చారిత్రాత్మకమైన దని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం గుర్రంపోడు మండల కేంద్రంలో భూ భారతి పై నిర్వహించిన భూమి హక్కుల చట్టం 2025 పై అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మ కంగా తీసుకువచ్చిందని అన్నారు. ఎంతో మంది మేధావులు సంవత్సర కాలం పాటు ఆలోచించి, చర్చించి భూ భారతి చట్టం తీసుకు వచ్చారని తెలిపారు. చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు మంచి అవకాశం కలిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, భూ భారతి చట్టంతో పాటు, కులగణన, సన్న బియ్యం పంపిణీ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటి సక్రమ ఆమలుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. రైతులకు సంబంధించిన భూ సమస్య లను చర్చించి పరిష్కరించేందుకు తామెల్లప్పుడు ముందుంటా మన్నారు. ధరణిలో పరిష్కారం లేని ఎన్నో సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ధరణి లో లోని అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని , భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయక పోతే 31 వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందని ,నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని , రికార్డులు సవరించే అవకాశం, ఆర్ డి ఓ పట్టా ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. రికార్డులను సరి చేసే అవకాశం సైతం భూ భారతిలో ఉందని, రిజిస్ట్రేషన్ సందర్భంగా రైతు మ్యాపులు తయారుచేసి ఇచ్చినట్లయితే వాటిని సైతం స్వీకరించడం జరుగు తుందన్నారు. భూ భారతి చట్టంతో పాటు, నియమ నిబంధనలను ఒకేసారి రూపొందించడం జరిగిందని, ఎన్నో బహుళ ప్రయోజనాలు ఉన్న ఈ చట్టం పోర్టల్ జూన్ 2 నుండి పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందన్నారు. కార్య క్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి జిల్లా సహకార అధికారి పత్యానాయక్, తహసీల్దార్ నసిద్దీన్, ఎంపీడీవో మంజుల, రైతులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ 14వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**పెద్ద అడిశర్లపల్లి, 26 ఏప్రిల్, ప్రభాతవార్త:**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో 2024 ఏప్రిల్ నెల నుంచి 2025 మార్చి నెల వరకు జరిగిన 8 కోట్ల 20 లక్షల పనులపై ఈనెల 12 తేదీ నుంచి 25 తేదీ వరకు ఉమ్మడి పీఏ పల్లి మండలం లోని 31 గ్రామపంచాయతీల్లో బృందాలుగా ఏర్పడి తనిఖీ నిర్వహించి గ్రామసభలు పూర్తిచేసుకుని గ్రామాలలో గుర్తించిన అంశాలపై శనివారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో చదివి వినిపించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపు అధికారి నవీన్ పలు అంశాలపై మాట్లాడారు, సభ్యులు తనిఖీ వేదికలో చదివి వినిపించారు, పలు గ్రామాల్లో వచ్చిన అంశాలపై ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలో సెవెన్ రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన అన్నారు, పంచాయతీ కార్యదర్శులు టి ఏ లు ఉపాధి పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని వారికి తెలిపారు, ఈ కార్యక్రమంలో దేవరకొండ క్లస్టర్ ఏపీ డి యామిని, డిస్ట్రిక్ విజిలెన్స్ ఆఫీసర్ శర్మ, అంబుడ్స్ మెన్ గోరి, ఎంపీడీవో ఎల్ చంద్రమౌళి, ఏపీఓ శ్రీనివాస్, ఇన్చార్జి ఈసి దశరథ్ రెడ్డి, ఎస్ఆర్పీలు బద్రు, సరళ, క్లస్టర్ టిఏ జహీర్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు,

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్ గోవర్ధన్ రెడ్డి

**చందంపేట ప్రభాత వార్త ఏప్రిల్ 27** మండలం మండల గుంటిపల్లి కేంద్రంలో ధాన్యాలు కొనుగోలు కేంద్రాలని శనివారం తాసిల్దార్ సంద ర్శించారు కొనుగోలు ప్రక్రియ రికార్డు పరిశీలించారు రైతు సమస్యలను అడిగి తెలుసు కున్నారు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని అధికారులను సూచించారు ఈ సందర్భంలో ఎమ్మార్వో మాట్లాడుతూ రైతులకు పండిన పంటను ప్రతి ఒక్కరూ పి పి సి సెంటర్లని ఉపయోగించు కోవాలని పండిన ధాన్యాన్ని ప్రతి ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో వడ్లను ఐకెపి సెంటర్లకు గాని పి పి సి సెంట్లో గానీ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు రాబోయే మూడు రోజులలో వర్షాలు ఉన్నాయని తెలిపారు ఎందుకుగాను తొందరగా ధాన్యాన్ని లిఫ్ట్ చేయాలని ప్రభుత్వాధికారులకు సెంటర్ నిర్వాహకులకు సూచించారు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు వారి వెంట రెవిన్యూ సిబ్బంది ఏఈఓ కంప్యూటర్ ఆపరేటర్ అనిల్ పి పి సి సెంటర్ ఇన్చార్జ్ ప్రుద్వి తదివరులు పాల్గొన్నారు



# ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపిక

## మాచన రఘునందన్

**నల్గొండ. ఏప్రిల్ 26. ప్రభాతవార్త** పాత పింఛను పథకం పునరుద్ధరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని.. ఆలిండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్)జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం నాడు ఆయన ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియమించబడ్డారు.ఈ నియామకాన్ని జాతీయ అధ్యక్షులు మంజీత్ సింగ్ పటేల్ ఫోన్ ద్వారా తెలియపరిచారని రఘునందన్ చెప్పారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా కోటి మంది కి పైగా ఉద్యోగులు కొత్త పెన్షన్ పథకం లో ఉన్నారని రఘునందన్ స్పష్టం చేశారు.2004 సెప్టెంబర్ 1 నుంచి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో భాగస్వామ్య పింఛను పథకం అమలు ప్రారంభం అయ్యిందని,ఉద్యోగం అంటేనే ఒక సామాజిక భద్రత కాగా.. సి పి ఎస్ లో ఉన్న ఉద్యోగి కి ఆర్థిక భద్రత తో పాటు సామాజిక భద్రత కూడా ఉండదని రఘునందన్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాద వశాత్తు ఎవరైనా సి పి ఎస్ ఉద్యోగి కి అవాంఛనీయ సంఘటన కు గురైతే కనీసం లక్ష రూపాయలు కూడా వారి ఖాతా లో ఉండవని, అటువంటప్పుడు పెన్షన్ రాని ప్రభుత్వ ఉద్యోగం కన్నా ప్రైవేటు ఉద్యోగమే మిన్న అన్న భావన ను కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారని రఘునందన్ అభిప్రాయపడ్డారు.వచ్చే నెల ఉత్తర ప్రదేశ్ లో జరిగే జోనల్ సమావేశానికి తనను ఆహ్వానించారని "మాచన" తెలిపారు.

# గ్రామాల్లోనే భూ సమస్యల పరిష్కారం

**పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం.**

**... జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.**

*పాలకవీడు, ఏప్రిల్ 26 (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భూ సమస్యలకు సత్వర పరిష్కారమే ఈ భూభారతి చట్టం అని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. పాలకవీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామంలోని రైతు వేదికలో భూభారతి నూతన చట్టంపై శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములు పై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చింది అన్నారు. భూమి హక్కుల భద్రత ,భూ సమస్యల పరిష్కారం ,రైతుల మేలు కోసం నూతన ఆర్ ఓ ఆర్ చట్టం ఉపయోగపడుతుందని రైతుల భూములకు పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. ధరణి చట్టం అమలు తర్వాత వీఆర్వో వ్యవస్థ రద్దు కావడంతో రైతులు భూ సమస్యలను చెప్పేందుకు తాసిల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టంతో అటువంటి ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలంలో ప్రయోగాత్మకంగా అమలు పరిచిన మీదట అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు అధికారులే రైతుల వద్దకు వచ్చి సమస్యను పరిష్కరిస్తారన్నారు. రైతులు న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డిఓ, కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. భూ వివాదాల సమయంలో అప్పిలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం ప్రభుత్వమే సమకూరుస్తుందన్నారు. ప్రతి గ్రామానికి గ్రామ పాలనా ధికారిని నియమించి అధికార వికేంద్రీకరణ చేయడంతో చాలా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. 2014 జూన్ కంటే ముందు వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, 12 ఏళ్లుగా అనుభవంలో ఉంటూ క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు విచారణ చేసి, హక్కుల రికార్డులో నమోదు చేసి, పట్టాదారు పాసు పుస్తకం జారీ చేస్తామన్నారు. వారసత్వ భూముల విషయంలో వారసుల వివరాలు పూర్తిగా విచారణ జరిగిన తర్వాత మాత్రమే భూమి పట్టా మార్పిడి జరుగుతుందని, ప్రభుత్వ భూముల రక్షణకు అసైన్మెంట్ కమిటీలు




పనిచేస్తాయన్నారు. భూ క్రయ,విక్రయాలు జరిపే సమయంలో ఆ భూమికి హద్దులతో కూడిన మ్యాప్ ను పాస్ పుస్తకాలలో ముద్రించి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు మాదిరి ప్రతి రైతుకు భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తామన్నారు. భూభారతి చట్టంలోని పలు అంశాలపై ఉదాహరణలతో రైతులకు అర్థమయ్యేలా ఆయన అవగాహన కల్పించారు. తొలుత ఇన్చార్జి తహసిల్దార్ కమలాకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూభారతి చట్టాన్ని రైతులకు సెక్షన్ల వారిగా వివరించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి శంకర్, ఎంపీడీవో లక్ష్మి ,నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ విజయలక్ష్మి , వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ జడ్పిటిసి మా లోతు మోతిలాల్ నాయక్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు, బ్లాక్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ తీగల శేషిరెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డి ,పోతురాజు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిలో గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్ట్

*మేళ్లచెరువు ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల ఇందిరమ్మ కాలనీలో కళ్లెం సుభానీ ఇంటిలో 15 గంజాయి మొక ్కలను పెంచుతున్నాడు. అట్టి సమాచారం తెలిసిన పోలీస్, ఎక్సైజ్, రెవిన్యూశాఖ అధికారులు సుభానీ ఇంటికి వెళ్లి పరిశీలించగా వెనుకభాగంలో పెంచుతున్న 15 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. సుభానీని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.



కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీస్‌శాఖ సిఐ రజితారెడ్డి,ఎస్ఐ పరమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్



సిఐ దివ్య,రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మోషన్‌బాబాతోపాటు పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తీవ్రవాదం, మతోన్మాదం దేశానికి ప్రమాదకరం

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

తీవ్రవాదం, మతోన్మాదం దేశానికి ప్రమాదకరమైన శత్రువులని తెలంగాణ జర ్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.సైదా అన్నారు. జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన నరమేధాన్ని శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని టిజెఏ సూర్యాపేట జిల్లా సమావేశంలో ఆయన ఖండించి మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్, ఇతర తీవ్రవాద సంస్థలు చేస్తున్న మారణహోమం,సీమాంతర ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేయాలని ఆయన కే ంద్రప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచంలో ఒక సుందరమైన పర్యాటక ప్రాంతం జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఉన్మాదపు చర్యలతో ఆ




రాష్ట్రం ఆర్థికంగా నష్టపోతు ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకపడుతుందన్నారు. టిజెఏ జిల్లా కమిటి సభ్యులు నవాబ్‌జానీ మాట్లాడుతూ భూతల స్వర్గం కాశ్మీర్ లోయ అందాన్ని చూడటానికి వచ్చి ప్రాణాలు పోగొట్టుకున్న పర్యాటక బాధితుల కుటుం బాలకు సానుభూతి, సంతా పం తెలియజేశారు. గాయ పడిన వారు త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. భారత ఇంటిలిజెన్స్ బ్యూరో, కాశ్మీర్ పోలీస్ నిఘావర్గాల భద్రతా వైఫల్యం, లోపాలను ఉగ్రదాడి ఎత్తి చూపుతుందని, దేశంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజెఏ జిల్లా కమిటి సభ్యులు నందిగామ నాగేంద్రకుమార్,కొత్తపల్లి మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ ప్రేమికులను ఆ దేశానికి పంపాలి : బిజెపి

*చౌటుప్పల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

భారత దేశంలో ఉన్న పాకిస్థాన్ ప్రేమికులను వెలికి తీసి ఆ దేశానికి పంపించాలని కోరుతూ బిజెపి నాయకులు శనివారం పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్‌కు విన్నవించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఆయనను కలిసిన బిజెపి ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొద్ది రోజులుగా కార్మీర్‌లో జరుగుతున్న సంఘటనలు దేశంలో పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్థాన్ పౌరులు దేశంలో ఎక్కడా ఉన్నా వారిని గుర్తించి వెంటనే వారి దేశానికి తరలించే విధంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, కట్ట కృష్ణ, కడారి కల్పన, పబ్బు వంశీ, కుమార్, భిక్షపతి, తడక సురేఖ, పోలోజు



భాస్కర్, సన్నీ, ఉస్కాగుల నాగరాజు, శేఖర్ తదితరులున్నారు.

# మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యేకు వినతి



*చౌటుప్పల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మౌళిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మార్టెక్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిలతో పాటు పలువురు డైరెక్టర్లు విన్నవించారు. మార్కెట్ యార్డుకు ప్రస్తుత పరిస్థితుల్లో అధిక సంఖ్యలో రైతులు వస్తున్నారని, గత 20 సం.రాల క్రితం 15 వేల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మించారని, అది నేడు రిపేరుకు వచ్చిందన్నారు. నీటి సామర్థం సరిపోక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టేలా నిధులు కేటాయించాలన్నారు. బోరు మోటార్, రైతులు ధాన్యం ఆరబోసుకునేందుకు సిసి కల్లాలు, ఉన్న సిసి కల్లాల రిపేరు, నూతన కార్యాలయ భవనంను మంజూరు చేసి నిధులు కేటాయించాలని కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అందుకోసం తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఢిల్లీ చంద్రకళ, పబ్బు శ్రీకాంత్, సప్పిడి సంజీవరెడ్డి, సుర్వి వెంకటేశం, కాటెపల్లి నవీన్, బోయ వెంకట్, కరంటోతు శంకర్ నాయక్ తదితరులున్నారు.

# సమాజహితం కోసం కృషి చేయాలి



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

సమాజహితం కోసం న్యాయ వ్యవస్థతోపాటు ఇతర అన్ని రంగాలు సమిష్టిగా కృషి చేయాలని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి అన్నారు. శనివారం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సాముల రాంరెడ్డి కి ఆయననివాసగృహంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మేధావులు,జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థలు, ముఖ్యంగా యువత ముందుండాలని పిలుపునిచ్చారు. సమాజం లో 4వ అంతస్థు అయిన పత్రికా వ్యవస్థ, మీడియాకు న్యాయ వ్య వస్థ పూర్తిగా అండగా ఉంటుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పని చేసే ప్రతి ఒక ్కరికి ఉచిత న్యాయ సహకారం అందిస్తామన్నారు. ఈ కార ్యక్రమంలో ఇండియ న్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, నాయకులు నరేందర్‌రెడ్డి,బసవోజు శ్రీనివాసాచారి,షేక్ జానీపాషా,ఆర్.పి. గౌడ్,కీత రామనాథం,ఇట్టి మల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ గట్టుప్పల్ మండల కౌన్సిల్ సమావేశం

*గట్టుప్పల్,26ఏప్రిల్,ప్రభాతవార్త:*




సిపిఐ గట్టుప్పల్ మండల కౌన్సిల్ సమావేశం శనివారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ కార్మికుల హక్కులు,వారి జీవన స్థితి మెరుగుపరచడానికి తీసుకోవాల్సి న చర్యలపైప్రసంగించారు. ప్రస్తుతం రైతులు,వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ రైతు సంక్షేమానికి కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న పోరాటాన్ని వివరించారు. సమాన వేతనం,భూమి పంపిణీ,ఫించన్,గృహ హక్కువంటి అంశాలపై పార్టీ ఆంధోళన కొనసాగిస్తుందని నరసింహ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలు కాల్పులు విరమించాలి

*మిర్యాలగూడ. ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

మధ్యభారతంలో ఆదివాసీల సంక్షేమం కోసం మావోయిస్ట్ పార్టీ కాల్పులు విరమించి చర్చలకు సిద్ధమైనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు సిద్ధం కావాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి అన్నారు. మిర్యాలగూడ ప్రజా సంఘాల ఐక్య వేదిక, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం మిర్యాలగూడ లో చేపట్టిన నిరవన ర్యాలీ లో ఆయన పాల్గొని మాట్లాడారు. కర్రె గుట్టపై కాల్పుల విరమణ ప్రకటించి డీ ఆర్ జీ, సీఆర్ఎఫ్ బలగాలను వెనుకకు రప్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమం లో సభ్యులు అంబటి నాగయ్య, మట్టిమనిషి పాండురంగారావు, నల్గొండ




కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, ప్రజా సంఘాల ఐక్యవేదిక రామయ్య, ప్రభాకర్, మోజం హుస్సేన్, కిరణ్మయి, జ్వాలా, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.




## వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలి

*మిర్యాలగూడ. ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను కార్మిక సోదరులందరూ ఘనంగా నిర్వహించుకోవాలని ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య అన్నారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో మేడే వేడుకల విజయవంతం పై సన్నాహ క సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో కార్మికుల త్యాగ ఫలితంగా 8 గంటల పని దినాలతో పాటు, సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కొరకు, కార్మిక చట్టాల పకడ్బందీ అమలు కొరకు, కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన 4 కార్మిక వ్యతిరేక నల్ల చట్టాల రద్దుకై ఐక్యంగా ఉద్యమించాలన్నారు. మే డే రోజు ప్రతి పరిశ్రమ, సంస్థల ముందు మేడే ఉత్సవాలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సమితి సభ్యులు నూకపంగు నాగయ్య, జిల్లా



చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పెరిక వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీచైర్మన్ పోల గాని వెంకటేష్ గౌడ్, నాయకులు రాములు, రవి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి

*మాడుగులపల్లి, ఏప్రిల్ 26ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా ప్రారంభించిన, భూ భారతి,ఆర్ఓఆర్ 2025 చట్టం పై, ఆదివారం నాడు మండల కేంద్రం లోని, వి ఎస్ గార్డెన్ లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయ నైనదని,ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ్ లు, హాజరువుతు న్నందున మండల పరిధిలోని రైతులందరు,హాజరై చట్టం పై అవగాహన పెంచుకొని, భూ సమస్యల పరిష్కారానికి అవగహన కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి కోరారు.

## పార్టీ సంస్థాగత నిర్మాణం పై దృష్టి సారించాలి

*మిర్యాలగూడ. ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

డబుల్ ఇంజన్ సర్కార్ తో నే అభివృద్ధి సాధ్యమని అందులో భాగంగానే 2029 లో రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకు వచ్చే లక్ష్యంతో పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేసి సంస్థగతంగా పార్టీని పటిష్ట పరచాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఒకటవ పట్టణ పరిధిలో పార్టీ సంస్థ గత పటిష్టత కొరకు స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టి పట్టణ అధ్యక్షులు బంటు గిరి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బంటు సైదులుతో కలిసి మాట్లాడుతూ పార్టీ బలోపేత దిశలో బూత్ కమిటీల పాత్ర కీలకమని, అందుకొరకు పట్టణంలో పార్టీ అనుబంధ సంఘాల అన్ని మోర్చల కార్యవర్గాలను ఏర్పాటు చేయమంటే తెలిపారు. ఆ విషయంలో నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ నాగిరెడ్డి, యువ మోర్చా రాష్ట్ర అధికార



ప్రతినిధి చిల్లంచర్ల అభి. రాజి రెడ్డి, అశోక్, సోములు, కొండలు, సైదులు,రవిబాబు తదితరులున్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి

*మాడుగులపల్లి, ఏప్రిల్ 26ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన,టీఆర్ఎస్ ఇప్పటి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భ వించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్బంగా, వరంగల్ లోని ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద నిర్వ హించ నున్న ,బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ను విజయవంతం చేయుటకై, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మోత్కూర్ కు నైట్ హాల్ట్ బస్సును నడపండి

*మోత్కూర్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

మోత్కూరు మున్సిపాలిటీ మండల కేంద్రం నుండి ఉదయం నాలుగు గంటలకు ఉప్పల్ హైదరాబాద్ కు వెళ్లి రాత్రి మోత్కూర్ లో బస చేసే విధంగా ఆర్టీసీ బస్సును నడపాలని యాదాద్రి భువనగిరి డిపో మేనేజర్ మురళీకృష్ణను ను కాంగ్రెస్ పార్టీ నాయకులు బయనిరాజు మామిడాల రాకేష్ కుమార్ కలిసిశనివారం వినతి పత్రం అందజేశారు. రాత్రి మోత్కూరులో నైట్ హార్డ్ బస్సు చేసి ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటలకు హైదరాబాద్ కు వెళ్లే విధంగా బస్సులు నడపాలని వారు కోరారు నైట్ హార్డ్ బస్సు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వారు తెలిపారు. ఉదయం మోత్కూర్ నుండి నుండి హైదరాబాదుకు వెళ్లాలంటే తుంగతుర్తి తొర్రూరు సూర్యాపేట నుండి వచ్చే బస్సులు నిండుగా ప్రయాణికులు రావడంతో మోత్కూరు ప్రాంతం నుండి ప్రయాణించే ప్రయాణికులకు సీట్లు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.



## ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయం

*మోత్కూర్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయమని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య అన్నారు. శనివారం సాయంత్రం పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కోసం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో క్రోవత్తుల తో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి, పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు బుక్క విశ్వనాథం రమేష్ బండారు ప్రసాద్ గుజ్జ సోమ నరసయ్య గౌరు శ్రీనివాస్ అనంతుల వెంకటేశ్వర్లు మురారిశెట్టి శ్రీధర్ అనంతుల అశోక్ గందే రంగయ్య వీరవెల్లి ప్రవీణ్ కుమార్ మురారి శెట్టి అనిల్ సోమ మనీ సోమ హరికృష్ణ బుక్క కమలాకర్ బాదం శ్రీధర్ ముక్క సత్యం తెరటపల్లి వెంకన్న గౌరు అరుణ్ గుండా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ సభకు సన్నద్ధం

### 4 వేలకు పైగా కార్యకర్తలు తరలింపుకు ఏర్పాట్లు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

భారత రాష్ట్ర సమితి 25వ వార్షికోత్సవన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వరంగల్ సభ విజయవంతం చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. ఎల్కతుర్తి లో ఆది జరిగే బహిరంగసభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో జన సమీకరణ చేసినట్లు ఆయన తెలిపారు. శని వారం విలేకరులకు ఏర్పాట్ల వివరాలు వెల్లడించారు. బహిరంగ సభకు పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నందున సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో సభకు తరలి రావాలని కోరారు. బహిరంగసభ చేరుకునేందుకు మిర్యాలగూడ నుంచి 256 కార్లు, 47 స్కూల్ బస్సులతో పాటు 20 ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంచామని, నాలుగువేల మందికి పైగా నాయకులు కార్యకర్తలకు భోజనం తాగునీటి సౌకర్యం కల్పించినట్లు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు తెలిపారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి బీ ఆర్ ఎస్ పార్టీ ని బలపర్చాలని కోరారు.



# ఉపాధి కూలీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి



పాలకీడు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)

ఉపాధి హామీ కూలీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు శనివారం ఆయన పాలకవీడు మండలంలోని దేవ్లా తండా లో పనిచేస్తున్న ఉపాధి కూలీలను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విపరీతంగా ఉన్న ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను, మజ్జిగ ప్యాకెట్, మంచినీళ్లను అందుబాటులో ఉంచాల్సి ఉండగా కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు, రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది వడదెబ్బతో మృతిచెంది ఉన్నారని అయినప్పటికీ ప్రభుత్వ అధికారులకు ఏమి పట్టడం లేదని ఉపాధి కూలీల ప్రాణాలు గడ్డిపోచతో సమానంగా చూస్తున్నారని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉపాధి కూలీల పట్ల వారి ఆరోగ్యం పట్ల వారి జీవిత భద్రత పట్ల ఎలాంటి బాధ్యత లేనట్లుగానే ప్రవర్తిస్తున్నారని పొట్టకూటి కోసం ఎర్రటి ఎండల్లో కూలీ పని చేస్తున్న వయోవృద్ధులను వికలాంగుల గర్భవతులను వారి బాధలను ప్రభుత్వం పట్టించుకోవాలని అన్నారు, వడదెబ్బతో మృతి చెందిన ఉపాధి కూలీలకు పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అనారోగ్యానికి గురైన వారికి రెండు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముత్యాల జానయ్య వ్యవసాయ కార్మిక సంఘం పాలక వీడు మండల అధ్యక్షులు గొట్టె నాగయ్య, ఉపాధి కూలీలు సత్యం, శ్రీనివాస్ సత్యనారాయణ, పి వెంకటేశ్వర్లు, కే అంజయ్య గొట్టె సైదులు, మరియమ్మ, వెంకటమ్మ పద్మ పాల్గొన్నారు

## గారకుంటతండాలో బడిబాట

గరిడేపల్లి, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త) :

మన ఊరు మనబడి అనే సంకల్పంతో గ్రామస్తులు అందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ విద్యా కమిటీ చైర్మన్ గుగులోతు శాంతి, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని గార కుంట తండా గ్రామంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలనే లక్ష్యంతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో చక్కటి విద్యా బోధన లభించే ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లల్ని చేర్పించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపి పాఠశాల బలోపేతం కోసం గ్రామస్తులు సహకరించాలని కోరారు. నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు నరేందర్ నాయక్, సందీప్ నాయక్, ప్రవీణ్ కుమార్, రాజు, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ, అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలి



నేరేడుచర్ల ఏప్రియల్ 26 (ప్రభాతవార్త)

దేశంలో జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 1,2,8 వార్డులలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతూరాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు రాహుల్ గాంధీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు, మన దేశ రాజ్యాంగం అమలులోకి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచటమే కార్యక్రమ లక్ష్యమన్నారు. రాజ్యాంగం సాక్షిగా బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని అడగదొక్కాలని చూస్తున్నారని ఆరోపించారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకలసందీప్ రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, పాండు నాయక్, కత్తి శ్రీనివాస్ రెడ్డి, కాసాని సైదులు, ఇస్తియాక్, కొప్పుల శ్రీను, చింతలచెరువు సైదులు, పాల్గొన్నారు

## పాస్టర్స్ అసోసియేషన్ కొవ్వొత్తుల ర్యాలీ



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)

భారతదేశంలోని కాశ్మీర్, పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన మృతులకు సంతాప సూచకంగా శనివారం యునైటెడ్ క్రిస్టియన్స్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రధాన రహదారిలో శాంతిస్తూపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి బాధిత కుటుంబాలకు సంతాపంతెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామ్యూల్ గుండు, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిపాటి

## వీరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

నేరేడుచర్ల ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)



బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ మెకానిక్ మన్నెం వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సేకరించిన 26వేల రూపాయలను విరాళంగా ఆయన కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వీరయ్య కుటుంబానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కులు సాధించుకున్న రోజే మేడే

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 26, (ప్రభాత వార్త) :



ప్రపంచ కార్మికుల హక్కులను సాధించుకున్న రోజు మేడే అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి శీతల రోషపతి అన్నారు. శని వారం హుజూర్ నగర్ పారిశ్రామిక కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతి రేకంగా పోరాటం చేసి 8 గంటలు పని విధానం అమల్లోకి తెచ్చుకోవడం జరిగిందన్నారు. భారతదేశంలో శ్రమ దోపిడీ ఇంకా జరుగుతూనే ఉందని శ్రామికుల కష్టాన్ని తగ్గ ఫలితం ఇవ్వటంలో, పెట్టుబడిదారులు, పరిశ్రమల యాజమాన్యం ముందుకు రాకపోవ డం బాధాకరమన్నారు. ప్రతి కార్మికుడి కి కనీస వేతనం రూ 26,000 ఇవ్వా లని డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ పట్టణంలో జరిగే మేడే ప్రదర్శనలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెపోయిన వెంకన్న యాదవ్ , రామయ్య, వెంకన్న, మణి, స్వరూప పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నేరేడుచర్ల ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలంలోని33/11కెవి దిర్శించర్ల సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి నేరేడుచర్ల టౌన్ 1 !! 2 ఫీడర్లకింద ఎన్ఎస్ పి కాల్వ ప్రక్కన న్యూ ఎబి స్విచ్ లు ఏర్పాటు పనులు చేపడుతున్నందున ఈనెల 27న ఆదివారంఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇన్ ఛార్జ్ ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం తెలిపారు

# హుజూర్ నగర్ వార్త

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

మేళ్లచెరువు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పుణ్యాహవచనం, గణపతిస్వామివారికి అర్చనలు, హోమములు, కంకణధారణ, రక్షాబంధనం, స్వామివారిని, అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరణ, పట్టు వస్త్రాల సమర్పణ, యజ్ఞోపవీతధారణ, జీలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో గుజ్జుల కొండారెడ్డి, చాగంరెడ్డి శంభిరెడ్డి, గోవిందరెడ్డి, ఒరుగంటి నర్సింహారావు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు





మేళ్లచెరువు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సుదర్శనహోమములు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్ బహుకరించిన సైదేశ్వరరావు

మేళ్లచెరువు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)



రామాపురం గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ ప్రజలకు పుష్కలంగా నీరు అందించేందుకు మాజీ ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు తమ సొంత ఖర్చులతో వాటర్ ట్యాంకర్‌ను గ్రామానికి బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు మాట్లాడుతూ ఎల్లకాలం గ్రామానికి ఉపయోగపడే విధంగా ట్యాంకర్‌ను బహుకరించిన దాతలను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ

నేరేడుచర్ల ఏప్రిల్ 26 (ప్రభాతవార్త)

నేరేడుచర్లలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు వల్లూరి శ్రీనివాసరావు కూతురు జన్మదినము సందర్భంగా మున్సిపాలిటీ పరిధి లోనిరామాపురం కు చెందిన నిరుపేద పత్తిపాటి బాలస్వామికి ఒక నెలకు సరిపోనుబియ్యముకిరాణంసరుకులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర వీరస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి బోన గిరి అంజయ్య చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి కొప్పుల రంగారెడ్డి కీత కనకయ్య చిత్రం విశ్వనాథం బసవ కోటేశ్వరరావు మూలగుండ్ల వెంకట్ రెడ్డి చిలక రాజు శ్రీనివాస్ బండి బుద్ధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు : బీర్ల






*ఆలేరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆలేరు మండల కేంద్రంలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ఆర్ఆర్ 220 ధరణి చట్టాన్ని రద్దుచేసి ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందని ఈ నూతన చట్టంలో కీలక అంశాలను పొందుపరిచి వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు భూ సమస్యలకు ఈ చట్టం ద్వారా గతంలో ఉన్న భూ సమస్యలకు మార్గం దొరుకుతుందన్నారు భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు భూ అక్కులు పొందాలని అన్నారు 2 చట్టాల మధ్య తేడాను రైతులు కు వివరించారు వేలకోట్ల భూములు కొల్లగొట్టేందుకు అప్పటి సీఎం కేసీఆర్ ధరణి హోటల్ తెరిచారని అన్నారు ధరణి పోటల్ అంతా తీసుకొచ్చి ప్రభుత్వ భూములను టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేశారని అన్నారు ధరణి ద్వారా ఎంతో మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దృశ్య ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి,తహసీల్దార్ అంజిరెడ్డి,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, డైరెక్టర్ లు ఎగ్గిడి యాదగిరి, మైసయ్య, సముద్రాల సత్యం, కిష్టయ్య,పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, ఓ బి సీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, తుంగ కుమార్, సుంకరి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ ఆలేరు ఆర్టీసీ బస్సును పునః ప్రారంభించాలి



*మోటకొండూర్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

నల్లగొండ నుండి ఆలేరుకు ఆర్టీసీ బస్సును పున ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ అన్నారు రాయగిరి, మోత్కూర్ ప్రధాన రహదారి పై మండల పరిధిలోని ముత్తి రెడ్డిగూడెం గ్రామంలో శనివారం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన మండలం మోటకొండూర్ ఏర్పడి ఆరు సంవత్సర లు కావస్తున్న నేటికీ రవాణా సౌకర్యం లేకపోవడం ప్రజలు చాలా ఇబ్బంది గురవుతున్నారు మండలానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో చాడా రెవిన్యూ పరిధిలో ముత్తిరెడ్డిగూడెం, కొండాపురం నాంచారి పేట ,కదిరేనిగూడెం, కాటేపల్లి, గ్రామ ప్రజలు బస్సు సౌకర్యం లేక వృద్ధులు, వికలాంగులు, విద్యార్థిని, విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు గతంలో ఉన్న నలగొండ వయా మోటకొండూర్ నుండి ఆలేరుకు బస్సు వెళ్ళేది ప్రస్తుతం నడపడం లేదు దీనిపై స్థానిక ఎమ్మెల్యే కి ఆర్టీసీ అధికారులకు మరియు డిఎం, ఆర్ఎం కి ఎన్నోసార్లు కలిసి చెప్పడం జరిగింది నియోజకవర్గ కేంద్రానికి వెళ్లడానికి రాయగిరి నుండి వెళ్లాల్సి వస్తుందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే బస్సును పునః ప్రారంభించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి గంధ మల్ల లింగస్వామి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈరగాని శ్రీనివాస్ గౌడ్, ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ కార్యదర్శి గందమల్ల పాండు, బొడిగ భాస్కర్ గౌడ్, భవన నిర్మాణ కార్మికులు విసం అంజయ్య, బోడ అంజయ్య, బిఆర్ఎస్ యువజన నాయకులు గజ్జెల్లి స్వామి, సకినాల రవి, కాటిక సత్తయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్టిగల ఉప్పలయ్య, ఆడేపు బిక్షపతి, గంధ మల్ల సందీప్, గంధ మల్ల యాదగిరి, కిష్టయ్య, ఆడెపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## అత్యంత భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు



*రాజాపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త.*

రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అతి పురాతన మైన, కోరిన కోరికలు తీర్చే సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి పురస్కరించుకొని శనివారం పరమశివుడికి విశేష పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పర్యవేక్షణలో దాతల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

రంగ నర్సింలు లక్ష్మి ృ దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో భజన భక్తి గీతాలతో మార్మోగింది. శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం, వివిధ పలరసాలతో సప్తవర్ణాలతో అభిషేకాలు అన్నపూజ ఇతర విశేష పూజలు జరిగాయి.

భక్తులచే అభిషేకాలు, తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బిర్రు శ్రీనివాసులు, బిర్రు లక్ష్మీ ృ, బల్ల దామోదర్, బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, కూనూరు బిక్షపతి, నంగునూరు రాజు, పెద్ది సంతోషిని, ఉప్పల స్వప్న, మాశెట్టి శ్రీనివాసులు శోభారాణి, పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ ఏర్పాట్లు పనుల పర్యవేక్షణ



*ఆలేరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త.*

నేడు హన్మకొండలో జరగబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు సంబంధించి ఎల్కతుర్తి ప్రాంగణాన్ని మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. సభ ఏర్పాట్లను తిలకించిన ఆమె అధికారులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.సభ విజయవంతానికి అన్ని ఏర్పాట్లు సమర్ధవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు .ఆమెతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ ఎంపీపీ సగాళ్ల అనసూయ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

*మోటకొండూర్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భూ భారతి 2025 రైతుల చట్టం పై అవగాహన సదస్సును మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు సబ్ రిజిస్టర్ తహసిల్దార్ నాగా దివ్య తెలిపారు ఈ సందర్భంగా రైతులు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీవోలు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ ప్రముఖులు, అన్ని రంగాలలోని వ్యక్తులు రైతుల అవగాహన సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు




## నర్సింహులుకు ఘన సన్మానం



*ఆలేరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ పాడి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్గా ఎన్నికైన మంగ నర్సింహులు శనివారం ఆలేరు పట్టణంలో మిత్రుల తరఫున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంగ నర్సింహులు మాట్లాడుతూ. పాడి రైతుల సమస్యలను ప్రభుత్వానికి వినిపిస్తూ వారి సంక్షేమం కోసం పాటుపడతారని అన్నారు.ఈకార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, ఆలేరు మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్, రాఘవ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగదారి సుధీర్, కళ్లెం జితేందర్, భైరపాక నాగరాజు, సిలివెరీ కుమార్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## నమిల, చల్లూరు గ్రామాల్లో సామూహిక ప్రతిన



*రాజాపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

రాజపేట మండలం నమిల, చల్లూరు గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్, కార్యక్రమాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శన సామూహిక ప్రతిజ్ఞ చేపట్టారు. ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విఠల్ నాయక్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, యువజన నాయకులు ఇంజ నరేష్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, నమిల కేదారి గౌడ్, బొంతు సుధాకర్,రావుల హరిబాబు, బాలనర్సయ్య, నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్ తదితరులున్నారు.

## ఆగని అక్రమ ఇసుక రవాణా

*రాజపేట, ఏప్రిల్*




*26 ప్రభాతవార్త*

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాలు జారీ చేసినప్పటికీ యాదగిరిగుట్ట, రాజపేట మండలంలోని పలు వాగుల నుండి అక్రమ ఇసుక రవాణా కొనసాగుతూనే ఉంది. గత ఐదు రోజులుగా రాత్రి వేళలో తీసుకురావాలా కొనసాగుతుందని రైతులు సోషల్ మీడియాలో తమ ఆవేదనను వ్యక్తం చేస్తుండగా పట్టి ఫోటోలు సమాచారం చక్కర్లు కొడుతూనే ఉంది. పరిస్థితి ఇలాగ కొనసాగితే నీటి సమస్య తలెత్తడంతో పాటు రైతుల రైతు కుటుంబాల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయి అని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు ఫోన్ చేసినా 100కు డయల్ చేసిన న్యాయం జరగడం లేదన్నారు. రఘునాథపురం, ధర్మారెడ్డిగూడెం, నగరం, దూదివేకటపురం, మూడు మండలాలు ఆలేరు, యాదగిరిగుట్ట, రాజపేటలలో ఈ దందా నడుస్తోందన్నారు. ,గ్రామాలనుండి ఇసుక తరలించి మాసాయిపేటలో, కాచారములలో,కాల్వపల్లిలలో వెంచరులలో స్టోర్ చేసి అక్కడనుండి లారీల ద్వారా హైదరాబాద్కి పంపించి లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియా పై ఉక్కు పాదం మోపాలని వాల్టా చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జిల్లా వ్యాప్తంగా వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎన్ భవన్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల మరియు మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభానికి ముందుగా ఇటీవల కాశ్మీర్ లోని పహల్గామ్ లో తీవ్రవాదుల కాల్పుల్లో మరణించిన వారికి సంతాపం తెలియజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల హక్కుల కోసం, దోపిడికి వ్యతిరేకంగా పోరాడి 8 గంటల పని దినాలను ఐక్యంగా పోరాడి సాధించుకున్న ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జిల్లా వ్యాప్తంగా ఘనంగా వాడవాడలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు , కార్మికులకు ఉపయోగపడే చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మికుల శ్రమను దోచుకునే, హక్కులను కాలరాసే విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ మేడేలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, రాజ్యాంగ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశాన్ని తిరోగమన దిశలో పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. దేశంలో అప్రజా స్వామిక పాలనతో తీవ్రవాదం పెట్రేగిపోయే విధంగా పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. మతం పేరుతో విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం సానుభూతి తెలిపారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని అన్నారు. రబీ సీజన్లో చేతికొచ్చిన పంటను అమ్ముకోవడం కోసం ఐకెపి కేంద్రాల్లో ధాన్యం రాశులు పోసి రైతులు ఎదురుచూస్తున్నా సక్రమంగా కొనుగోలు చేసే పరిస్థితి లేదని అన్నారు. వాటికి తోడు అకాల వర్షాలు వస్తుండడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట రైతుల కండ్ల ముందే తడుస్తుండడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఐకెపి కేంద్రాల్లో లోడ్ అయిన లారీలకొద్ది ధాన్యం మిల్లర్లు పేచీలు పెడుతుండడంతో దిగుమతి దగ్గర తీవ్రమైన జాప్యం జరుగుతుందని షార్టేజ్ పేరుతో రైతాంగాన్ని మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మిల్లర్ల ద్వారా వస్తున్న సమస్యలను పరిష్కారం చేయాలని తరుగు లేకుండా ధాన్యం దిగుమతి చేసే విధంగా మిల్లర్లకు ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,వెలుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి మేకన బోయిన శేఖర్,వీరబోయిన రవి, కందాల శంకర్ రెడ్డి,పల్లె వెంకట్ రెడ్డి, షేక్ యాకూబ్,దుగ్గి బ్రహ్మం మిట్టగడుపుల ముత్యాలు బెల్లంకొండ వెంకటేశ్వర్లు బెల్లంకొండ సత్యనారాయణ కొప్పుల రజిత,మద్దెల జ్యోతి షేక్ సైదా,బచ్చలకూరి స్వరాజ్యం మండల కార్యదర్శి పిండిగ నాగమణి పోసనబోయిన హుస్సేన్ వల్లపుదాస్ సాయికుమార్ నాగటి రాములు,దేవరకొండ యాదగిరి సుందర మొలేశ్వర్ రెడ్డి,చిట్లింకి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేయాలి

మద్దిరాల/ ఏప్రిల్ 26:ప్రభాత వార్త :



ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలను వేగవంతం చేయాలని శనివారం నాడు బిజెపి మండల అధ్యక్షులు వడ్డానం కిరణ్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రాంబాబు కు మండల కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వడ్డానం కిరణ్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా కాంటాలు కాకపోవడం, లారీలు రాకపోవడం వలన మిల్లులు అలాట్మెంట్ కాకపోవడం బస్తాలు కొరతా లారీలను దిగుమతి చేసుకోకుండా మిల్లర్లు సతాయించడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ముఖ్యంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులలో తీవ్ర గందరగోళం ఏర్పడుతుంది రైతుల యందు దయ ఉంచి సమస్యలను త్వరగా పరిష్కరించగలరని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సందసాని శ్రీహరి, విక్రమాచారి, ముత్తినేని రమేష్,రాము,శేఖర్,న్రషబయ్య నాయిడు, వెంకన్న, రఘు పాల్గొన్నారు

# సాదా బైనామాలతో భూ హక్కుల కల్పన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

భూ సమస్య ల పరిష్కారమే ధ్యేయంగా భూ భారతి చట్టం రూపొందించటం రెవిన్యూ వ్యవస్థ లో చారిత్రత్మాక మార్పు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం ఆత్మకూరు (ఎస్) మండలం నెమ్మికల్లు లోని ఎస్ వి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని లోపాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో కమిటీ ద్వారా ప్రజల, మేధావులు, నిపుణులు ద్వారా అభిప్రాయాలు సేకరించి ముసాయిదాను పబ్లిక్ డోమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు, సూచనలు సేకరించి భూ భారతి చట్టం రూపొందించి డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ జయంతి ఏప్రియల్ 14 న భూ భారతి చట్టం గౌరవ ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా ప్రారంభించి రాష్ట్ర ములో 4 మండలాలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని, తదుపరి జిల్లాకి ఒక్క మండలం లో అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయో గుర్తించి భూ భారతి పోర్టల్ లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని తెలిపారు. పాత పాస్ పుస్తకం లో భూమి ఉన్నవారికి, విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు,సర్వే నెంబర్ లో ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ నమోదు అయిన భూముల తొలగింపు, కబ్జా లో ఉండి పాత పాస్ పుస్తకం ఉండి ప్రస్తుతం ఆన్ లైన్ లో లేకపోవటం లాంటివి భూ భారతి ద్వారా సమస్యలకి శాశ్వత పరిష్కారం చూపి వారికి భూ హక్కులు కల్పించి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. ఒక తెల్ల కాగితం ద్వారా పెద్ద మనుషుల మధ్య కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణ చేయుటకి సాదాబైనామా ద్వారా 2020 లో దరఖాస్తులు స్వీకరించారు కానీ ధరణి చట్టం వల్ల అమలు కాలేదు. ఇప్పుడు భూ భారతి ద్వారా సాదాబైనామా దరఖాస్తులు ఆర్డీఓ క్షేత్ర స్థాయి లో పరిశీలించి న్యాయమైన వాటిని క్రమబద్ధీకరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తారని, అలాగే గతంలో 13 బి సర్టిపికెట్ పొంది సాగు చేస్తున్న రైతులకి పట్టాదార్ పాస్ బుక్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమిటీ లు వేసి రక్షించటం జరుగుతుందని తెలిపారు. ధరణిలో ఒకరి భూమిపై కోర్ట్ కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయటం జరిగిందని భూ భారతి లో మాత్రం కోర్ట్ వివాదం ఉన్న వారి భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతి చట్టం రూపొందించారని తెలిపారు. ధరణి అమలు తర్వాత వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు రద్దు కావటం, తహసీల్దార్ లకి అధికారాలు లేకపోవటంతో చిన్న చిన్న సమస్యలు ఎవరికీ చెప్పాలో తెలియక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని , ప్రతి చిన్న సమస్యకి సూర్యాపేట వచ్చి పిర్యాదు చేయాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ నాయక్ తహసీల్దార్ హరి కిషోర్ శర్మ,ఎంపిడిఓ ఎండి ఆశిం , డిటి హరి చంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.




సూర్యాపేట వార్త



## భూ సమస్యల పరిష్కారమే భూభారతి

మద్దిరాల/ ఏప్రిల్ 26: ప్రభాతవార్త:



భూ సమస్యల పరిష్కారమే భూభారతి చట్టం రైతుల చుట్టమని రాష్ట్ర రైతు సంక్షేమ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలోని మధు గార్డెన్ లో జరిగిన భూభారతి రైతు అవగాహన సదస్సు లో పాల్గొని మాట్లాడుతూ భూభారతి ద్వారా రైతుల యొక్క సమస్యలను పరిష్కరించబడతాయని సాదా బై నామ లలో దరఖాస్తు చేసుకున్న భూములు సీలింగ్ భూములు అన్నింటికి జూన్ రెండున ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి గ్రామంలోనే రైతుల యొక్క సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు సందర్భంగా రైతుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని రైతు సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో వేణుమాధవ్, ఏఎం సి వైస్ చైర్మన్ వెంకన్న,మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, తాసిల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి,మండల వ్యవసాయ అధికారి అనిపొరుహి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు యాదవ్, పచ్చిపాల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కో వెంకన్న,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రైతులు నాయకులు పాల్గొన్నారు

## కాంటాలు వేయడంలో అలసత్వం వహిస్తున్న కొనుగోలు కేంద్రం

నూతనకల్.. ఏప్రిల్ 26 ప్రభాతవార్త



..మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు రెండు మూడు లోడులను మాత్రమే కాంటాలు నిర్వహించి పంపినట్లు, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి నెలరోజులు గడిచి తేమశాతం కలిగి ఉన్న ధాన్యాన్ని సైతం కాంటాలు నిర్వహించకపోవడంతో రైతులు ఆగ్రహంతో శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వహకులు, వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్లే కాంటాలు త్వరితగతిన నిర్వహించడం లేదని నెల రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో పోసి కాంటాల కోసం ఎదురు చూడవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన కాంటాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మండల తహసిల్దార్ శ్రీనివాసరావు ధర్నా వద్దకు వచ్చి అధికారులతో మాట్లాడి త్వరితగతిన కాంటాలు అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు అలసత్వం వహించిన కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై, అధికారులపై విచారణ చేపట్టి నివేదికలను జిల్లా అధికారులకు సమర్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల గ్రామ రైతులు,మండల కేంద్రానికి చెందిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ మహాధర్నాను జయప్రదం చేయండి

**బూర్గు కృష్ణారెడ్డి**
*చౌటుప్పల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి కోరారు. శనివారం మందోళ్లగూడెం, సింగరాయిచెర్వు, తూర్పునూరం గ్రామాల్లో ప్రజా సమస్యల సాధనకై చేపట్టిన కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, ఇట్టబోయిన శేఖర్, మంద బుచ్చిరెడ్డి, నీల శ్రీను, యాట సుధాకర్, యాట ముత్యాలు,



పాపగల్ల శంకరయ్య, చీమకండ్ల నర్సింహా, చిందం శ్రీను, చప్పిడి కృష్ణారెడ్డి, రాములమ్మ, యాట యాదయ్య, మల్లేబోయిన శివ, యాట నరేష్, పాపగల్ల నర్సింహా తదితరులున్నారు.

# అభినందన సభను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

ఎన్ని అటంకాలు ఎదురైనా కష్ట కాలంలో కమ్యూనిస్టు పార్టీని నమ్ముకుని పార్టీ అభ్యున్నతికి పాటపడిన నెల్లికంటి సత్యం సేవలను గుర్తించి పార్టీ అనూహ్యంగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకావం కల్పించిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డిలు అన్నారు. శనివారం సిపిఐ మండల కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన సత్యంకు ఎమ్మెల్యే కోటాలో ఇటీవల ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంతో పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో సముచిత ప్రాధాన్యత లబిస్తుందనడానికి నిదర్శనమన్నారు. మునుగోడులోని పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించే ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందన సభను జయప్రదం చేయాలని, అభినందన సభకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సిపిఐ జాతీయ సమితి



సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి తదితరులు హాజరౌతున్నారని, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి రావాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, రొండి నర్సింహా, కొండూరు వెంకటేశం తదితరులున్నారు.

# అండాలు మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన గోలి అండాలు గుండెపోటుతో మృతి చెందగా ఆగ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ శనివారం మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చీమల వీరేశం యాదవ్ తన వంతుగా రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు టేకుల అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు అంతటి రాజు, కాటం సత్తయ్య, కంచుకొమ్ముల శ్రీను, ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి స్వామి, గోలి శంకరయ్య, ముడుపు యాదిరెడ్డి, దొండ యాదయ్య, చిరగోని నరసింహ, గుర్రం జంగయ్య, మేడగోని సత్తయ్య, దేశబోయిన మల్లేష్ యాదవ్, గోలి భిక్షమయ్య, సుర్కంటి శంకర్ రెడ్డి,



వీరమల్ల మల్లేష్ గౌడ్, పబ్బు గిరి ప్రసాద్, అంశల శ్రవణ్ కుమార్, కూరాకుల సురేష్, చెరుకు నాగరాజు, మేడి రాజు, కూరాకుల సుధీర్, గోలి నరేష్, గోలి సురేష్, వడ్డేపల్లి శివప్రసాద్, వెన్నపూసల శ్రీశైలం, యువజన కాంగ్రెస్ నాయకులు అరూరి శివకుమార్, చీమల సత్తియాదవ్, తాటికొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చిన ఆనంద్ గౌడ్....

*చింతపల్లి ఏప్రిల్ 26 ప్రభాత వార్త :*

సొంత ఊరు కాదు, జిల్లా కాదు, కానీ దాహార్తి తీర్చడానికి ఎవరైతే నేం అనుకున్నాడో ఏమో హైదరాబాద్, మాదన్నపేట మండిలో కూరగాయల వ్యాపారం చేసుకుంటున్న ఓ చిన్న వ్యాపారి కర్నాటి సరిత ఆనంద్ గౌడ్ దంపతులు హైదరాబాదు నుండి దేవరకొండకు వెళ్తుండగా చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామ సమీపంలో విరాట్ నగర్ కాలనీ దగ్గర మెట్టు మహంకాళి దేవాలయం సమీపం కు చేరుకోగానే సమీప దూరంలో త్రాగడానికి నీళ్ల లేక, కనీసం దేవాలయ సమీపంలో కూడా నీళ్లు లేకపోవడం తనకే తాగడానికి ఇబ్బందిగా ఉండి దిక్కు తోచని స్థితిలో ఫ్యామిలీని దేవాలయం దగ్గర ఉంచి మరలా సమీప గ్రామానికి వెళ్లి త్రాగనిక నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది అని గ్రహించిన కర్నాటి ఆనంద్ గౌడ్, ఏది ఏమైనప్పటికీ నా కుటుంబానికి జరిగిన ఇబ్బంది మరి ఏ ఇతర కుటుంబానికి, ఏ ప్రయాణికునికి, ఏ ఒక్క బాటసారి కి ఇబ్బంది లేకుండా తన సొంత ఖర్చులతో ఒక లక్ష రూపాయలతో త్రాగ దానికి బోరు వేయించి, మోటర్ బిగించి విరాట్ నగర్ కాలనీ ప్రజలకు ప్రయాణికులకు బాటసారిలకు, మెట్టు మహంకాళి దేవాలయానికి వచ్చే భక్తులకు దాహార్తిని తీర్చాడు.. దింతో మంచి మనసున్న వాడని భక్తులు గ్రామస్తులు వారి కుటుంబాన్ని అభినందించారు. మెట్టు మహంకాళి ఆశీస్సులు తన కుటుంబ ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు.ఆయన వెంట నరేష్ గౌడ్, మోనిక, ఎమ్మార్పీఎస్ ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ, మాణిక్యం, రాము, గుడి పురోహితులు తదితరులు ఉన్నారు.



చౌటుప్పల్



వార్త

## బీరప్ప కామరాది దేవి కళ్యాణ మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

*రామన్నపేట ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రంలో శ్రీ బీరప్ప కామరాతిదేవి ప్రతిష్టాపణ కళ్యాణ మహోత్సవ కరపత్రాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బీరప్ప గుడి ఆవరణలో శనివారం ఆవిష్కరించారు.మే 2 వ తేదీ శుక్రవారం నుండి మే 4 వ తేదీ ఆదివారం వరకు నూతన బీరప్ప గుడి ప్రతిష్టా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని అదేవిధంగా మే 9 నుండి మే 15 వరకు శ్రీ బీరప్ప కామరాతిదేవి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ బాధ్యులు తెలిపారు.మే 12 న కురుమల ఆరాధ్య దైవం శ్రీ బీరప్పస్వామి కామరాతిదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద కుర్మ మోటె లక్ష్మణ్, శెల్వోజీ ఈతపుల రాజు, బీరప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు మోటె మల్లేష్,మాజీ ఎంపీటీసీ గొరిగె నర్సింహ,మోటె అంజయ్య,సిందం లింగయ్య, బండ లింగస్వామి,మోటె యాదగిరి,మోటె మహేష్,కడగంచి అయిలయ్య,ఎమ్మె జంగయ్య,బెడద లింగస్వామి,మోటె రాజు,గొరిగె కిరణ్,బండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా ముస్లిం సోదరుల ర్యాలీ

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*



:జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన మారణకాండను నిరసిస్తూ చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక మస్జీదు నుంచి ప్రధాన వీధుల్లో ముస్లింలు జాతీయ జెండాలు పట్టుకుని, ప్లకార్డులు ప్రదర్శిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీని చేపట్టారు. ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ ఉగ్రవాదులు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా ఉగ్రవాదం నశించాలి.. పాకిస్థాన్ ముర్దాబాద్.. హిందుస్థాన్ జిందాబాద్.. అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్, షేక్ మోసీన్, షేక్ అసద్ అలీ, మొహమ్మద్ వాజీద్, బాబా, యూసూఫ్, గాలీబ్, అఫ్జల్, హన్ను, ఖాలీద్ అలీ, సాజీద్, సోహెల్, గాలీబ్, ఉమర్, మాజీద్, అదిల్, మొల్సాబ్ అమాన్, ఉమన్, ఆసీఫ్, సమీర్, అబ్బాస్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మిత్రమండలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్రమండలి ఆధ్వర్యంలో నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్రమండలి ప్రధాన కార్యదర్శి భయ్యా మల్లికార్జున్ మాట్లాడుతూ కాశ్మీర్లో టూరిస్టులపై దాడి అమానుష చర్య అని అన్నారు. భారతావనిలో ఇంకెప్పుడు ఇలాంటి ఘోర నర మేధం పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ,ప్రజల ప్రాణాలతో చెలగాట మాడితే చరిత్ర తగిన గుణపాఠం చెప్తుందని, దోషులు ఏ స్థాయిలోని వారైనా మట్టి కరవక తప్పదని హెచ్చరించారు. వారి ఆత్మలు శాంతించేలా యావత్ భారత ప్రజలు హర్షించేలా ఉగ్ర మూకల్ని మట్టు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శులు తన్నీరు యాదగిరి సట్టు వెంకన్న వీర్లపాటి వెంకన్న తల్లాడ రామచంద్రయ్య చారి భాష లక్ష్మమ్మ హుస్సేని సాంబశివుడు శ్రీనివాస్ వీరబోయిన భగవాన్ యాదవ్ ధ్రువకాంత్ రవీంద్ర నాయక్ కురువ నాయక్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి అమలు కార్యక్రమం పై ఈనెల 27న ఉదయం 9:30 గంటలకు స్థానిక ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించనున్న ట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. శనివారం స్థానికంగా ఆమె ఈ మేరకు ఒక ప్రత్యేక విడుదల చేస్తూ జూన్ 2 నుండి అమల్లోకి వచ్చే భూభారతి చట్టం పారదర్శక అమలు కొరకు రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు దోహద ఎ . కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు జయవీర్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నారాయణ న్ అమిత్ మాలేపాటి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎం ఆర్ ఐ గుండెబోయిన సైదులు యాదవ్ తదితరులున్నారు



## రామ్ రెడ్డి అంత్యక్రియలకు హాజరైన బూర నర్సయ్య గౌడ్

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గౌస్ నగర్ గ్రామానికి చెందిన చీర్కా రాంరెడ్డి శుక్రవారం హార్ట్ ఎటాక్ తో మరణించగా శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, గూడూరు నరోత్తం రెడ్డి, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ఫకీర్ రాజేందర్ రెడ్డి, ఫ్యాషన్ శ్రీనివాస్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బలుగూరి మధుసూదన్ రెడ్డి, జనగాం పాండు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిట్టి బాబు

*రామన్నపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త*



బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్థానిక డాన్ బాస్కో హై స్కూల్ ప్రిన్సిపల్ పి.జి.వి. చిట్టిబాబు ఎన్నికయ్యారు. శనివారం భువనగిరిలోని స్థానిక వివేరా హోటల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి ఈ మేరకు ప్రకటించి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనకు పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి జనార్ధన్ రావు, ఉపాధ్యాయులు సయ్యద్ ఖదీర్, ఈన, విజయలక్ష్మి ్మ, మను, నవీన్, సౌమ్య, అనిల్, అశ్వత్, శ్రీకాంత్, జోజప్ప, సునీత, మహాలక్ష్మి ్మ, మాధవి, రోషనారా, రేష్మ జవేరియా, సంతోష, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ సభకు కార్యకర్తలు వేలాదిగా తరలి రండి

*,..తుంగతుర్తి ఏప్రిల్ 26 ప్రభాతవార్త.*

వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మండలం నుండీ. పార్టీ కార్యకర్తలు వేలాది గా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ పతాక ఆవిష్కరణ చేసుకొని మధ్యాహ్నం 12గం ల కల్ల కార్యకర్తలు బయలు దేరాలని అన్నారు.. మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి సభలో కార్యకర్తల ందరికీ దిశా. నిర్దేశం చేయడంతోపాటు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ. రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద చేయాల్సిన పోరాటం గురించి తెలియ చేస్తారాని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తునికి సాయిలు. గునిగంటి యాదగిరి.క్రాంతి. కళ్యాణ్. రాంలాల్. గోపగాని వెంకన్న బుక్యా రవి. దేశాబోయిన రాము తదితరులు పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి చెక్కు అందజేత

*మోతె ..ఏప్రిల్ 26 ప్రభాతవార్త..*



తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘానికి కుటుంబ భరోసా స్కీమ్ సభ్యులకు భరోసా ఇస్తుందని సంఘ రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి అన్నారు. శనివారం మోతె మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, సూర్యాపేట జిల్లా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చెక్కును అందజేశారు. మండలం లోని ఉర్లుగొండ గ్రామానికి చెందిన కాంపాటి లింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన భార్య ఉపేంద్ర కు రూ.1 లక్ష 60 వేల చెక్కును అందజేశారు. కుటుంబ భరోసా స్కీములో ప్రతి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ పది రూపాయలు చెల్లిస్తే, ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారిని ఆదుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికీ 129 మందికి కుటుంబ భరోసా చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సంఘం సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలు జిల్లా మీడియా ఇంచార్జ్ రాగం నగేష్ మోతె మండల అధ్యక్షులు వేముల కృష్ణ , కార్యదర్శి మురళీధర్, కోశాధికారి లింగయ్య, సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎండి జానీ మియా, మధు మీడియా మధు, మహేష్, రాజు, బ్రహ్మం, నరసింహారావు, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఇసుక పర్మిషన్ ఒకచోట ఎత్తేది మరోచోట

*నాగారం ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక మన పాలసీ ఇసుక రిచ్ పర్మిషన్ ఒకచోట ఇస్తే ఇసుక ఎత్తేది మాత్రం మరోచోట అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో మన ఇసుక మన పాలసీ ఇసుక రిచ్ కు అనుమతి ఇచ్చింది.ఇసుక రిచ్ నిర్వహణకు ప్రత్యేకంగా సాండ్ రిచ్ ఆఫీసర్లను నియమించి ఇసుక పాలసి లో అవకతవకలు జరగకుండా చూసుకునే బాధ్యతను వారికి అప్పజెప్పింది. కానీ అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్ఆర్ ఓ మాత్రం అవేమి తమకు పట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో పర్మిషన్ ఉంటే నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం శివారులో ఇసుక ఎత్తడం ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత జిల్లా అధికారుల స్పందించి రీచ్ లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని రైతులు డిమాండ్ చేశారు.



## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా తరలిరండి

*నూతనకల్.. ఏప్రిల్ 26 ప్రభాతవార్త.*



.నేడు వరంగల్ జరుగుతున్న రజతోత్సవ సభకు భారీగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరలిరావాలని మాజీ ఎంపీటీసీ గాదుదుల రజిత లింగరాజు యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు నిర్వహిస్తున్న కేసీఆర్ సభకు గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం ఎర్రపహాడ్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, మాజీ వార్డు సభ్యులు శీలం నారాయణ,కొమ్మనబోయిన అనిల్, గౌడిచర్ల లింగయ్య, కృష్ణమాచారి, ఏనుగుతల కృష్ణ, నారాయణ,మోజేష్,వెంకన్న, నాగరాజు,అశోక్,అంజయ్య, హరీష్,శ్రీను,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతి కాగానే ట్యాబ్ నమోదు ను పూర్తి చేయాలి

*నూతనకల్.. ఏప్రిల్ 26 ప్రభాతవార్త.*



ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లర్ వద్ద ధాన్యం దిగుమతి కాగానే ట్రక్ సీట్ ప్రకారం ట్యాబ్ నమోదును పూర్తి చేసి బిల్ పేమెంట్ అయ్యేటట్లుగా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు జాగ్రత్త వహించాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు.శనివారం మండల పరిధిలోని యడవల్లి,గుండ్ల సింగారం గ్రామాలలోని దాన్యము కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు.కొనుగోలు కేంద్రానికి రైతులు నాణ్యమైన, తేమశాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మిల్ ట్యాగ్గింగ్ ఇబ్బందిని తెలియజేయగా ఆ విషయాన్ని వెంటనే ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్ల దృష్టికి తీసుకు వెళ్లినట్లు వారు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో ఏఈఓ, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల మాధవి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్ల మల్లయ్య యాదవ్

*నూతనకల్... ఏప్రిల్ 26 ప్రభాత వార్త*

. మండల పరిధిలోని దిర్శన పల్లి గ్రామానికి చెందిన పరకాల ధర్మ రెడ్డి సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని శనివారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్ల మల్లయ్య యాదవ్ పరామర్శించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ బత్తుల సాయిల్ గౌడ్ గాజుల తిరుమలరావు మందడి సోమిరెడ్డి అశోక్ తదితరులు నివాళులర్పించారు



# ధరణి వల్ల కాని భూ సమస్యలు భూభారతి (కొత్త ఆర్ఓఆర్ )చట్టం ద్వారానే పరిష్కారం

గుండాల ,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:





భూ సమస్యలు ఇకపై గ్రామాలల్లోనే పరిష్కారం అవుతున్నాయని,ఇకపై భూమి కొనాలన్నా, అమ్మాలన్న భూభారతి పోర్టల్ ద్వారా నేరుగా భూమి విలువలు తెలుసుకోవచ్చని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు .శనివారం గుండాల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డిలతో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.ధరణి లోపాలకు భూ భారతి చట్టం భూ సమస్యలకు చెక్ పెట్టనున్నదన్నారు. దరఖాస్తు చేసుకున్న సాదాబైనామా కు మోక్షం కలగనున్నదన్నారు. ధరణిలో తప్పుగా నమోదైన వివరాలు సవరించుకునే విధంగా ప్రభుత్వం భూభారతి (ఆర్.ఓ.ఆర్.)చట్టం రూపొందించిందని, నిర్ణీత కాల వ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుందన్నారు.భూ సమస్య ల పరిష్కారానికి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు పెట్టి రెవెన్యూ అధికారులు భూభారతి చట్టం ద్వారా సులభతరంగా భూ సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన , ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు ,ఇతర నిపుణుల సూచనలు సలహాలతో ఏ ఒక్క రైతు కూడా నష్టపోవద్దని ప్రభుత్వం దీర్ఘ ఆలోచన చేసి భూ భారతి చట్టాన్ని రూపొందించారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కుల కష్టాలను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం (భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని, ఇక పై భూ సమస్య ఉండవని అన్నారు. ఇకపై భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ భూభారతి చట్టం లో ఉందన్నారు . జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం ) ప్రతి రైతు అవగాహన కలిగి తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పేద ప్రజల భూ సమస్యలు ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేనందున నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు.ఇప్పుడు భూభారతి చట్టం లో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది కి కూడా భూ భారతి చట్టం ద్వారా సులభతరంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు . తాసిల్దార్ పరిధిలో పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తామని, కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు . పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు, ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యం తో ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించి భూ సమస్య లేని జిల్లాగా జిల్లా యంత్రాంగం పట్టుదలతో పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ,డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, సంఘీ వేణుగోపాల్ ,సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం , నాయకులు ఏలూరు రామ్ రెడ్డి ,మద్దెపురం రాజు సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

## ..కొవ్వొత్తుల ప్రదర్శన

## ఉగ్ర దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బి ఎల్ అర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త







పహాల్గామ్ యాత్రికులపై ఉగ్రమూకల దాడికి నిరసనగా అమరుల ఆత్మకు శాంతికోరుతూ మిర్యాలగూడ పట్టణం లో శనివారం భారీ శాంతి ర్యాలీ చేపట్టారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు సాగిన ర్యాలీలో పాల్గొన్నవారు. చేతికి నల్ల రిబ్బన్లు ధరించి కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ ప్రపంచదేశాలన్నీ ఆర్థిక పారిశ్రామిక రంగాలలో అభివృద్ధికి పాటుపడుతుంటే పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాదులు ఉగ్రవాద కార్యకలాపాలు ప్రోత్సహించడం సిగ్గుచేటు అన్నారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపిన వారిని కఠినంగా శిక్షి ంచడంతో పాటు అక్రమ చొరబాటు దారులను తరిమి కొట్టి ఉగ్రవాద సంస్థలను నిషేదించాలని కోరారు. దేశం బాగుంటేనే ప్రజలంతా బాగుంటారని, ప్రజలంతా కుల మతాలకతీతంగా ఐక్యమై దేశ సమగ్రత సంరక్షణకు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్. పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు పొదిలి శ్రీనివాస్. మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి. ముదిరెడ్డి నర్సిరెడ్డి. 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి. సా రెడ్డి శంకర్ రెడ్డి. ధనావతు భాస్కర్ నాయక్ లతో పాటు లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు

## ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించిన సందర్భంగా పిల్లల పట్ల తలిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు అని జిల్లా ఎస్పీ కె.నరసింహ కోరారు. మైనర్స్ కు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై, వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. గత కొద్ది రోజులుగా మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పోలీసు తనిఖీల్లో పట్టుబడుతున్నారు, పట్టుబడ్డవారికి జరిమానాలు విధిస్తూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాము అన్నారు, కేసులు నమోదు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారు అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల వారు అజాగ్రత్తగా అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడతారు అలాగే ఇతరులకు ప్రమాదాలకు గురవుతున్నందున పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని ఎస్పీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. రోడ్డు భద్రత చర్యలు ప్రతిఒక్కరూ పాటించాలి అని కోరారు. యువత అడ్డగోలుగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు దుఃఖం పెట్టవద్దు అని కోరారు. పోలీసు జరిమానాలు విధించడం భద్రత చర్యల్లో భాగమని, మార్పుకోసమే అన్నారు.వాహనదారులు నిభందనలు ఉల్లంఘించి ఒక సారి జరిమానా కు గురైతే తిరిగి తప్పులు చేయవద్దు అన్నారు.

# రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బిజెపి

బీబీనగర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



:పార్లమెంట్ సాక్షి గా రాజ్యాంగాన్ని బిజెపి అవమానిస్తున్నదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు బీబీనగర్ తహసిల్దార్ కార్యాలయం నుండి గ్రామపంచాయతీ వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అంబేద్కర్లను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తూ, కించపరుస్తూ వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు వివరించాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, సీనియర్ నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి, సంధిగారి బసవయ్య, బండారు ఆగమయ్య, దండెం ప్రభాకర్, కడెం రాజేష్ బాబు, మన్నె బాలరాజు, ఆల్వా రామకృష్ణారెడ్డి, బెండ ప్రవీణ్, మంగ అశోక్, కాసుల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బద్దం వాసుదేవరెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, సోమ శివకుమార్, ఉప్పలంచే శ్రీకాంత్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు